# భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 25, మార్చి 2025 16 పేజీలు


2 లో..



## రైతులను మోసం చేసిన
# ఆర్గనైజర్ల అంతు చూస్తా...

- తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ చైర్మన్ పొదెం.వీరయ్య
- ఎమ్మెల్యే తెల్లం రైతుల పక్షమా.. లేక ఆర్గనైజర్ల పక్షమా...?
- ఆర్గనైజర్లకు కొమ్ముకాస్తున్న షాడో లీడర్ ఎవరు...?
- రైతులకు పక్షాన నిలిచిన కొర్స.నరసింహమూర్తి పై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నది ఎవరు...?
- బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామన్న పొదెం...
- ఆర్డీవో వెంకటేష్ నోటీసుల జారీతో మలుపు తిరుగుతున్న మొక్కజొన్న స్కాం...



ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త : వాజేడు వెంకటాపురం మండలాలలో బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసిన రైతులు తమకు జరిగిన అన్యాయంపై అలుపెరగని పోరాటం చేస్తున్నారు.పంట నష్టంతో పాటు,అనారోగ్య సమస్యలు ప్రధానంగా ప్రతి రైతు కుటుంబంలో వున్నాయి.కొందరు రైతులు పక్షావతంతో మంచాన పడ్డారు.కొందరు రైతన్నలు అనారోగ్యంతో జీవితాన్ని నెట్టుకొస్తున్నారు.కచ్చులపు చందర్ రావు,లేకం మధు కృష్ణ వంటి మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుచేసిన రైతులు ఆర్గనైజర్ల వేధింపులు,అప్పుల బాధ తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడ్డారు. మొక్కజొన్న చొప్ప తిన్న 6 గేదలు మరణించినట్లు ఒక మహిళా రైతు తమ గోడును వెళ్ళబుచ్చింది.

2 లో..



## ప్రజావాణికి తగ్గుతున్న
# ప్రజాధారణ

- పిర్యాదుదారులు లేక వెలవెలబోతున్న ప్రజావాణి
- పిర్యాదులు పరిష్కారం కాకపోవడమే కారణమంటున్న ప్రజలు
- ఆయా శాఖల జిల్లా అధికారుల నిర్లక్ష్యంతో నెలల తరబడి పరిష్కారం కాని ధరఖాస్తులు

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి ఆయా జిల్లాల్లో ప్రజావాణి అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసింది. దీంతో ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు నేరుగా విన్నవించుకొవచ్చనే సదుద్ధేశ్యంతో ప్రవేశపెట్టిన ప్రజావాణి మొదిటి రోజుల్లో పిర్యాదుదారులతో కళకళలాడింది. అయితే ప్రస్తుతం అందుకు భిన్నంగా మహబూబాబాద్ ప్రజావాణి తయారైంది. పిర్యాదుదారులు అనేకసార్లు సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రజావాణికి జిల్లాలో ప్రజాధారణ తగ్గిందని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో ఉదయం 10గంటల నుండి పిర్యాదుదారులు..

16లో..



## అవగాహనతోనే
# క్షయవ్యాధిని నిర్మూలించగలం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :
క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిరక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు.వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి..

# రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల అంతు చూస్తా...



మొదటిపేజీ తరువాయి

ఈ మరణాలతోనే రైతన్నలలో రైతు ఉద్యమానికి బలమైన బీజం పడింది.

**రైతు సమస్యలపై గళం విప్పితే... అక్రమ కేసుల బనాయింపుకి ప్రయత్నమా...?**

రైతుల పక్షాన ఉద్యమం చేస్తున్న కోర్స నరసింహమూర్తి పై పలు రకాల కేసులు పెట్టాలని కొందరు కాంగ్రెస్ నాయకుల కుట్రలు బయట పడుతున్నాయి ఈ కుట్రలో ప్రధానంగా స్థానిక శాసన సభ్యుడి హస్తం ఉన్నట్లు ఆరోపణలను ఉన్నాయి. సుమారు 40 రోజుల నుండి ఆదివాసీ నవనిర్మాణ సేన అధ్యక్షులు కోర్స నర్సింహమూర్తి రైతన్నల శ్రమ దోపిడీ, అనారోగ్య సమస్యల పై అలుపెరగని పోరుబాట పట్టారు. రైతన్నల ఉద్యమానికి ప్రభుత్వం స్పందించింది. ఎన్నడూ లేని విధంగా ఈ జాళ కంపెనీలకు చెందిన ఆర్గనైజర్ల మోసానికి బలి అయిన రైతన్నల కుటుంబాలను చూసి చలించి ప్రభుత్వం ఒక కమిషన్ వేసింది. కాని దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డు పడినట్లు వెంకటాపురం మండలంలో కొందరు కాంగ్రెస్ నాయకులు రైతన్నల పోరాటానికి అడ్డుపడుతున్నారు. ఆర్గనైజర్ల అరాచకాలకు వంత పాడుతున్నారు.

ఇదేకాకుండా భద్రాచలం ఎమ్మెల్యే సైతం బిఆర్ఎస్ ఆర్గనైజర్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు రైతన్నలు ఆరోపిస్తున్నారు. అధికారులను ఒత్తిడి చేస్తున్నట్లు అదే పార్టీకి చెందిన నాయకులు తెలంగాణ అటవీ శాఖ చైర్మన్ పోదేం వీరయ్య వద్ద వాపోవడం విశేషం. దీనితో రైతుల పక్షాన కొందరు కాంగ్రెస్ నాయకులు లేరు అనే నిజం ప్రజల్లోకి వెళ్ళింది. రైతుల సమస్యలు పట్టించుకోని నాయకులకు భవిష్యత్ ఎలావుంటుందో చూపిస్తామని రైతన్నలు హెచ్చరిస్తున్నారు.

**రైతులను మోసం చేసిన ఆర్గనైజర్ల అంతు చూస్తా...**

బాధిత కుటుంబాలను తెలంగాణ అటవీ శాఖ చైర్మన్ పోదేం వీరయ్య పరామర్శించి ఓదార్చారు. లేకం మధు కృష్ణ కుటుంబానికి ఆర్గనైజర్ల ఇచ్చిన హామీని నెరవేర్చాలని పట్టు పట్టి మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ కు చెప్పడంతో పోదేం వీరయ్య 3 లక్షల చెక్కుని కుటుంబానికి అందచేశారు. మరణించిన రైతుల కుటుంబాలతో మాట్లాడారు. మరణించిన ఒక కుటుంబంలోని చిన్న పిల్లలను చూసి చలించి పోయారు. నేను వున్నా అనే భరోసా కల్పించారు. ఎంతటి వారైనా ఒదిలి పెట్టను అని రైతులకు ధైర్యం కల్పించారు. రైతులను మోసం చేసిన వారిని ఏ పార్టీలో వున్న సమగ్ర నివేదికతో ముఖ్యమంత్రి దగ్గరకు తీసుక వెళ్ళి శిక్షించేలా చేస్తా అన్నారు. రైతుల పోరాటానికి అండగా ఉంటున్నారు. స్థానికి కాంగ్రెస్ నాయకులు రైతు ఉద్యమానికి అడ్డుపడుతున్నారని రైతులు పోదేం వద్దకు ఈ సమస్యను తీసుకెళ్ళారు. దీనితో పద్ధతి మార్చుకోవాలని రైతు లేకుంటే మనం లేమన్నారు. రైతే రాజుగా వుండాలన్నదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అన్నారు.

**ఆర్డీవో వెంకటేష్ నోటీసుల జారీతో మలుపు తిరుగుతున్న మొక్కజొన్న స్కాం...**

ములుగు జిల్లా వాజేడు వెంకటాపురం మండలాలలో విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి సాగు పేరుతో ఆదివాసుల ఆర్థిక మూలాలపై దెబ్బ తీసే విధంగా మనీ లాండరింగ్ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. ఈ అంశంపై ఇప్పటికే జిల్లా అధికారి యంత్రాంగం కీలక సమాచారం సేకరించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విత్తనోత్పత్తి సంస్థల ప్రతినిధులు, ఆర్గనైజర్లు, రైతు సంఘాల నాయకులతో ఆర్డీఓ వెంకటేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సునీల్ సమావేశమైన క్రమంలో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో వాజేడు వెంకటాపురం మండలాలలో వివిధ కంపెనీల విత్తనోత్పత్తి సాగుచేసిన వ్యవసాయ క్షేత్రాలను, సాగు చేసిన రైతుల నుంచి తెలంగాణ రాష్ట్ర విత్తనాలు అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి కీలక సమాచారం సేకరించారు. ఈ సమాచారం ఆధారంగా వాజేడు వెంకటాపురం మండలాలను అడ్డాగా చేసుకొని సురేష్ బాబు, నరసింహమూర్తి, నాగరాజు, రాంబాబు మనీ ల్యాండరింగ్ కి పాల్పడుతున్నారని ఆర్డీవో వెంకటేష్ గుర్తించి ఆ నలుగురికీ నోటీసులు జారీచేశారు. ఈ నోటీసులో జారీ చేయడంతో ఈ మొక్కజొన్న విత్తనోత్పత్తి ఎపిసోడ్ ఏం కీలకమలుపు తిరుగుతుందో అని ములుగు, భద్రాద్రి జిల్లాలలో తీవ్ర చర్చ జరుగుతోంది.

**ఆర్గనైజర్ల పై పిడి యాక్ట్ కేసులు పెట్టిస్తామన్నా... పొదెం**

రైతుల శ్రమదోపిడీ చేస్తూ, రైతులను అనారోగ్యం పాలు చేస్తున్న ఆర్గనైజర్ల పై పిడి యాక్ట్ కేసులు పెట్టిస్తా అన్నారు. సింజెంట, హై టెక్, సీపీ, మాన్ సెంటా కంపెనీల ఆర్గనైజర్ల అగడాల పై ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందచేస్తా అన్నారు. అధిక వడ్డీలతో రైతులను మోసం చేస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

**నేడు రైతు చైర్మన్ కమిషన్ కోదండ రెడ్డి రాక...**

నేడు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశానికి తెలంగాణ రాష్ట్ర రైతు చైర్మన్ కమిషన్ కోదండ రెడ్డి హాజరుకానున్నారు. ఈ సమావేశంలో పంట నష్టపోయిన రైతులు, ఆర్గనైజర్లు, విత్తనోత్పత్తి కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సమావేశం తో రైతులు తమకు పూర్తిస్థాయి న్యాయం జరుగుతోందన్న విశ్వాసంతో ఉన్నారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అమాయకులను ఆర్థిక అవసరాలతో వంచించి మితిమీరిన వడ్డీ వ్యాపారం చేసిన ఆర్గనైజర్లకు కోదండ రెడ్డి తీసుకునే నిర్ణయాలే వారి భవిష్యత్తుకు భరోసా ఉంటుంది.

బాధిత కుటుంబాలను పరామర్శించిన పోదెం వీరయ్యతో వెంకటాపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిర్యాల రవికుమార్, నాయకులు తంబళ్ల వెంకటేశ్వర్లు, కోలాపూడి వరుణ్, వాసిరెడ్డి సాంబ, కిసాన్ అధ్యక్షుడు జల్లిగంపల కళాధర్, మన్యం సునీల్, శివ, మార్కెట్ చైర్మన్ ఇరుప శ్రీనివాసరావు, పూజెం రాంబాబు, ఎస్సీ సెల్ నాయకులు రావుల నాని ,యాలం సాయి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇవ్వడం తప్పా...?

**-బిజెపి నాయకులు మత రాజకీయాలు మానుకోవాలి**

**పర్వతగిరి, మార్చి 24, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఇవ్వడం తప్పా అని..? బిజెపి నాయకులు మత రాజకీయాలను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. సోమవారం పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో విద్యా, వ్యవస్థను పెంచాలి గుళ్ల కడితే బిచ్చగాళ్లు అవుతారు. బడులు కడితే విద్యావంతులు అవుతారని, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడిన సందర్భాన్ని వక్రీకరిస్తూ రాజకీయ రంగు పులిమి బిజెపి నాయకులు ఎన్నో ఆరోపణలు చేశారని ప్రస్తుతం ఇఫ్తార్ విందు ఇచ్చిన కూడా అలాగే మత రాజకీయాలు చేస్తున్నారని అనిల్‌రావు అన్నారు. ఇకనైనా బిజెపి పార్టీ హిందుత్వాన్ని అడ్డుపెట్టుకొని మత రాజకీయాలు, కుల రాజకీయాలు, కుళ్లు రాజకీయాలు, మానుకోవాలని అనిల్‌రావు, హితవు పలికారు. ప్రజల్లో విశ్వసముంటే నాయకుడిగా గెలిపిస్తారు. మతాన్ని, కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాల్సిన అవసరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని ఒక ఉన్నతమైన స్థాయిలో ఐపీఎస్ అధికారిగా ఎంతో మందికి కులాలను, మతాలను చూడకుండా న్యాయం చేసిన వ్యక్తి అని అన్నారు. గిరిజన కులస్తులు తీజ్ పండుగలు చేసుకుంటే పాల్గొన్నారని, ముదిరాజ్‌లు పెద్దమ్మ, గంగమ్మ పండగులకు, గౌడ కులస్తులకు కాటమయ్యకు, క్రిస్మస్ పండుగ వస్తే ప్రతి ఒక్క చర్చికి, రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ముస్లిం సోదరులకు వ్యక్తిగతంగా ఆర్థికంగా శుభాకాంక్షలు ఇఫ్తారు విందులను ఇస్తూ కుల మతాలకు అతీతంగా ఆదర్శంగా ఉండే వ్యక్తిని అగౌరవంగా మాట్లాడడం కించపరచడం సరికాదని అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒక ఇఫ్తార్ విందునైనా ఏర్పాటు చేసి సంఘటనలు ఉన్నాయా అని ప్రశ్నించారు. భారతదేశం మతాలకు, సాంప్రదాయాలకు, సాంస్కృతికి పుట్టిన ఇల్లు లాంటిదని భిన్నత్వంలో ఏకత్వంగా సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాల్సిన మనం ఇంకా మతాలకు, కులాలను రెచ్చగొడుతూ కుటిల రాజకీయాలకు పాల్పడుతూ మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించొద్దని అన్నారు. ఇక ఓటర్ల విషయానికొస్తే మతాలను, కులాలను రెచ్చగొట్టే పార్టీలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజానీకం పట్టం కట్టారని అది గుర్తుంచుకొని మాట్లాడాలని ఓట్ల కోసం ఓట్లు బ్యాంకు కోసం మతాల మధ్య చిచ్చు పెట్టాల్సిన అవసరం కాంగ్రెస్ పార్టీకి కానీ స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు లేదని అన్నారు. ఇక స్థానిక ఎలక్షన్ల విషయానికొన్తే ఓటర్లు చైతన్యవంతులని హిందు, ముస్లిం, క్రిస్టియన్ అంతా ఒక్కటే అని నిరూపిస్తారని బిజెపి అదో పాడో పార్టీ, బిఆర్ఎస్ ఎన్ని నాటకాలు ఆడినా ఎన్ని కుళ్ల కుతంత్రాలు చేసినా కాంగ్రెస్ పార్టీకే నగారా మోగించడం ఖాయమని అన్నారు.

# ప్రజావాణికి తగ్గుతున్న ప్రజాధారణ

మొదటిపేజీ తరువాయి

బారులుతీరి క్యూలైన్లో నిలబడి మరీ సమయం మధ్యాహ్నం 1గంట ముగిసినా తమ ధరఖాస్తులను కలెక్టర్‌కు అందజేసేవారు. రానురాను ప్రజావాణి పరిస్థితి మరీ దయానియంగా తయారైంది. సోమవారం ప్రజావాణిలో ఉదయం 11.40గంటలకే ప్రజావాణి ఖాళీగా దర్శనమిచ్చింది. అంటే అధికారులు పిర్యాదుల పట్ల ఏ విధంగా ఉంటున్నారో స్పష్టంగా కనిపిస్తుంది. జిల్లా కలెక్టర్‌కు పిర్యాదుదారులు పిర్యాదు అందించగా వాటిని జిల్లా కలెక్టర్ వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేస్తున్నారు. అయితే ఆ అధికారులు అట్టి ధరఖాస్తులపై అంటిముట్టనట్లు వ్యవహరించడంతోనే ప్రజలు ప్రజావాణిపై పెదవి విరుస్తున్నారని ప్రజలు అంటున్నారు. ప్రజావాణిలోనే సమస్య పరిష్కారం కాకపోతే మరి తమ సమస్యకు ఇంకా ఎక్కడ పరిష్కారం లభిస్తుందో అర్థంకావడం లేదని పిర్యాదుదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆయాశాఖల జిల్లా అధికారులు ప్రజావాణి పిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి సత్వరమే పరిష్కరించాలని పిర్యాదుదారులు కోరుతున్నారు.

# గణిత శిక్షణ శిబిరానికి హాజరైన విద్యార్థులకు అభినందన

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు పి.సాయికిరణ్, సంధ్యారాణి ప్రతిష్టాత్మక మ్యాథమెటిక్స్ ట్రైనింగ్ అండ్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రామ్ ఎంపికై ఈనెల 17నుంచి 22వరకు వారం రోజులపాటు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందారు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యతగల గణిత శిక్షణా శిబిరాలలో ఎంటీటీఎస్కు అధిక ప్రాధాన్యత ఉన్నది. మారుమూల ప్రాంత విద్యార్థులకు ఆధునిక గణితమును నేర్పించడంతో పాటు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. వారం రోజులపాటు 40మంది విద్యార్థులకు నెంబర్ సిస్టం, ఆల్జీబ్రా, సెట్ థియరీ, హోమోజీనియస్, నాన్ హోమోజినిస్ ఈక్వేషన్స్ గురించి అవగాహన కల్పించి వారి చేత సమస్యల పరిష్కార సాధన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగా ఇన్చార్జి అధిపతి డాక్టర్ టి నాగయ్య, డాక్టర్ అంజన్ రావు డాక్టర్ రహమాన్ పాల్గొన్నారు.

# జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :**

జాతీయ సేవా పథకం కేయూ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆస్పత్రి హన్మకొండలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి సైదా నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఆస్పత్రి పరిసరాలలోని చెత్తాచెదారం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను తొలగించారు. అనంతరం రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి వలంటీర్లనుద్దేశించి మాట్లాడుతూ వలంటీర్లు ప్రజలకు పరిసరాలలో ప్లాస్టిక్ వేయడం వలన జరిగే నష్టాలపట్ల అవగాహన కల్పించాలన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఎలాంటి రోగాలు లేకుండా ఉంటామని తెలియచేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి నుంచి కాకతీయ డిగ్రీ కళ్యాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలలకు చెందిన రెండువందల మంది వలంటీర్లు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొ.ఇ.నారాయణ, ప్రోగ్రాం అధికారులు డా.గాన్‌సింగ్, డా.శ్రీదేవి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేయూలో బీకాం విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్‌లో బి.కాం ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఫేర్‌వెల్ వేడుకలను ఒకటవ, రెండవ సంవత్సరం విద్యార్థులు కాలేజి ఆడిటోరియం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం వందేమాతరం గానం, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వాణిజ్య మరియు వ్యాపార శాస్త్ర విభాగపు అధ్యాపకులు డా.ఎస్. స్వామి, డా. ఎం. కనకయ్య, డా. ఏ. సునిత, డా. కె. సాయి శరణ్, డా. మయూరి శ్రీవాస్తవ మరియు డా. బి. శ్రీనివాస్ పాల్గొన్నారు. వారు తమ ప్రసంగాల్లో ఫైనల్ ఇయర్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ, ఉన్నత విద్యను కొనసాగించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు అందరి ముందూ నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆనందభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఆఖర్లో ఫైనల్ ఇయర్ విద్యార్థులు తాము గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తు ప్రయాణానికి శుభాకాంక్షలు అందుకున్నారు.

# ప్రజావాణి పిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,మార్చి24,ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మాచారిలతో కలసి ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా సీరోలు మండలం సీత్లాతండాకు చెందిన ఆంగోతు లచ్చు పంటపెట్టుబడి కింద రైతుభరోసా డబ్బులను వెంటనే ఇప్పించాలని ధరకాస్తు చేశారు. కొత్తగూడ మండలం చింతగట్టుతండా, రైతుగూడెం గ్రామానికి చెందిన కుమార్, నవీన్‌లు కొత్తగూడ మండల కేంద్రం నుండి రైతుగూడెం రోడ్డుకు, చింతగట్టు గ్రామాలకు వంతెన నిర్మాణం చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టరేట్‌కు 10, రెవెన్యూ విభాగానికి 27, డిఆర్డివోకు 5, డిపిఓకు 3 మొత్తంగా 84ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటి



పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లోని వసతి గృహాల్లో డైట్ మెనూ, శానిటేషన్ పరిశీలించి విద్యార్థుల స్థితిగతులు, వారికి అందిస్తున్న సౌకర్యాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. ప్లాస్టిక్‌రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కలెక్టరేట్ లాబీలో డిఆర్డిఓ, మెప్మా మహిళా స్వయం సహాయక సంఘాల బృందాలచే ఏర్పాటు చేసిన స్టీల్ వాటర్‌బాటిల్స్, జ్యూట్ బ్యాగులు, చేనేత వస్త్రాలను పరిశీలించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగుల గృహాల్లో సాద్యమైనంత వరకు ప్లాస్టిక్ రహితంగా మార్చడం కోసం కృషిచేయాలన్నారు. ఈ ప్రజావాణిలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నర్సింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్‌అండి ఈఈ భీమ్లానాయక్, డివిహెచ్ఓ కిరణ్‌కుమార్, నర్సింహమూర్తి, దేశిరాంనాయక్, ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై డియం కృష్ణవేణి, డిడబ్ల్యూఓ ధనమ్మ, శ్రీమన్నారాయణరెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి



పవన్‌కుమార్, ఏపిడిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పిడి విజయ, మెప్మా సిఎల్‌ఆర్‌పి, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త*



ద్విచక్ర వాహనంపై అతివేగంతో వస్తున్న వ్యక్తి అదుపు తప్పి పడటంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి జిల్లా చెల్పూరుకు చెందిన దారం వికాస్ అనే వ్యక్తి రాజుపేట శివారు పాఖాలకు వెళ్లే మార్గంలో ద్విచక్ర వాహనంపై వెళుతూ అదుపు తప్పి క్రిందపడి మృతిచెందినట్లు తెలిపారు. వాహనం నడిపిన వ్యక్తి ఎర్రబోతుల రాజు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. శవపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రేపు సొసైటి వార్షిక మహాసభ

*చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త*

చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 60వ సాదారణ మహాసభ ఈ నెల 26న రేపు నిర్వహిస్తున్నట్లు సొసైటి సీఈవో చిట్టె రవి తెలిపారు. సహకార సంఘం అధ్యక్షులు, పర్సన్ ఇంచార్జి అధ్యక్షతన వివిధ అంశాలపైన చర్చ ఉంటుందన్నారు. ఇందుకోసం రైతు సభ్యులంతా సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

## ఖభరస్తాన్ ప్రహరీ గోడ మినార్లను ధ్వంసం చేసిన దుండగులు

### చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులు

### వివరాలు వెల్లడించిన కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

*మహాదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త*



మహదేవపూర్ దుబ్బగూడం ప్రాంతంలో గల ఖభరస్తాన్ ప్రహరీ గోడ మినార్లను ఆదివారం రాత్రి కొందరు గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేసినారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు సోమవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు ఆధ్వర్యంలో నాలుగు టీములుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించారని తెలిపారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాలు, వెహికల్ చెకింగ్, టెక్నికల్ డేటా అన్నిటినీ క్రోడీకరించిన మహదేవపూర్ పోలీసులు అతి తక్కువ కాలంలో నిందితులు అయిన ఏ 1 నసుపూరి సాగర్ అలియాస్ సాయి, ఏ2 జోడు పవన్ లను గుర్తించి మహదేవపూర్ పల్లె ప్రకృతి వనం సమీపంలో అదుపులోకి తీసుకొని విచారించగ వారు ఇద్దరు నిన్న రాత్రి తాగిన మత్తులో నేరం చేసినట్టు అంగీకరించినట్లు వెల్లడించారు. తదుపరి చర్యల నిమిత్తం అట్టి నిందితులను కోర్టుకి తీసుకెళ్లి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచటం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కేసును అతి తక్కువ కాలంలో చేదించిన మహాదేవపూర్ పోలీసులను కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అబినందిచినారు. ఈ సంఘటన గురించి ఎవరైనా సోషల్ మీడియాలో తప్పుడు వదంతులు ప్రచారం చేస్తే వారి పైన కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోబడును. సమావేశంలో డీఎస్పీ తో పాటు మహాదేవపూర్ సీఐ రామచంద్ర రావు, మహాదేవపూర్, కాళేశ్వరం ఎస్సైలు పవన్ కుమార్, తమాషా రెడ్డి ఉన్నారు.

## నరేష్‌గౌడ్ కుటుంబానికి బియ్యం అందచేత

*చిల్పూర్, మార్చి 24 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన కొయ్యడ నరేష్‌గౌడ్ ఇటీవల తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా కాలుజారి కిందపడి అక్కడికక్కడే మరణించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ విష్ణు ఐఎఎస్ అకాడమి నుంచి 50కేజీల బియ్యంను పొగాలకు విష్ణు సోమవారం అందచేశారు. కొయ్యడ రాందాస్, తండా వెంకటేశ్వర్లు, బుర్ర రాజు, పొలవేణి నరేష్ పాల్గొన్నారు.

## చంద్రయ్య మృతి పార్టీకి తీరనిలోటు

*నర్మెట, మార్చి 24 ప్రభాతవార్త :*



మండలంలోని మచ్చుపాడుకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గజ్జెలు చంద్రయ్య(46) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈసందర్భంగా పలుపార్టీల నాయకులు మృతునికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు. ఈసందర్భంగా టిఆర్ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి రూ10వేలుఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చంద్రయ్య మృతి పార్టీకి తీరనిలోటు అని, పార్టీ ఎల్లవేళలా చంద్రయ్య కుటుంబానికి అండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, తాజా మాజీ ప్రజాప్రతినిధులు తేజావత్ గోవర్ధన్, ఎండి.గౌస్ రాముని, శివరాజ్ గుప్తా నాయకులు కొంపెల్లి రాజు, గుండేటి రామచందర్, పులిరాజు, నాగపురి రాజు, కొంపెల్లి రాజేష్, గుండేటి రాజశేఖర్, బానోత్ రాములు, గునియా గొల్లపల్లి రాజు, అరిగెల సాయికుమార్ , ఎర్రవెల్లి సాయి, బొట్టు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేమిడి కనకరాజుకు డాక్టరేట్ పురస్కారం

*బచ్చన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త :*




యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారి సౌజన్యంతో తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో కేమిడి కనకరాజు డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన కేమిడి కనకరాజు వృత్తిరీత్యా రచయిత, గాయకుడు, కళారంగంలో తనదైన శైలిలోభక్తి గీతాలు, తెలంగాణ ధూం ధాం పాటలు, సామాజిక చైతన్య గీతాలు, జానపద గీతాలు, సినిమా పాటలు, బర్త్ డే పాటలు యూట్యూబ్ ఫోక్ వీడియోలకు డైరెక్టర్ ప్రొడ్యూసర్ నటన పరంగా మెప్పిస్తు సమాజ స్పృహతో చైతన్య పరిచే వీడియోలు తీస్తు మరోవైపు తెలంగాణ సంక్షేమ పథకాలు అమలును ఊరు ఊరు కళాసంపదకుడుగా అనునిత్యం పాటకుడిగా పాటుపడుతు అందిస్తున్న సేవలకు గాను డాక్టరేట్ పురస్కారం యునైటెడ్ నేషన్ ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారి సౌజన్యంతో తమిళనాడు రాష్ట్రం పాండిచ్చేరిలో జరిగిన కార్యక్రమంలో కనకరాజు డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు.

## మాలోతు వెంకన్నకు ఘన సన్మానం

*నెక్కొండ, మార్చి 24, ప్రభాతవార్త*



ఆల్‌ఇండియా బార్ కౌన్సిల్ ఎగ్జామ్ ఉత్తీర్ణత సాధించిన(అడ్వకేట్) మాలోతు వెంకన్న జాదవ్‌కు ఘనంగా సన్మానించారు. నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపిపి ధోనికెల సారంగపాణి, నెక్కొండ మండల బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి వాగ్యనాయక్ ఆధ్వర్యంలో అడ్వకేట్ మాలోతు వెంకన్న జాదవ్‌కు ఘనసత్కరం నిర్వహించారు. వాగ్యనాయక్ మాట్లాడుతూ గిరిజనులు ఇప్పుడిప్పుడే చైతన్యవంతులు అవుతున్నారు. ఇంకా తండాలలో గుడాలలో నివసిస్తున్న గిరిజన బిడ్డలు వివిధ హోదాలలో ఉన్నతమైన స్థానాలలో వెళ్లాలని సూచించారు. విద్య పట్ల ఆర్థికంగా ఏ ఇబ్బందులు ఉన్న తమవంతు సాయం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పసునూటి లక్ష్మినారాయణ, బాదావత్ రెడ్యానాయక్, శ్రీనునాయక్, లింగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెందిన వ్యక్తి మృతి

*దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త*



దుగ్గొండి మండల కేంద్రంలోని చంద్రగిరి రజిని కుమార్ (42) అనే వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు దుగ్గొండి ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రజినికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్మీలో పనిచేసి ఉద్యోగ నిర్వాహణలో సస్పెండ్‌కు గురయ్యాడన్నారు. స్వగ్రామానికి వచ్చి కుటుంబంతో జీవిస్తూ మద్యానికి బానిస అయ్యాడన్నారు. రజినికుమార్ పెట్టే బాదలు భరించలేక తన భార్య పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. జీవితంపై విరక్తి చెందిన రజినికుమార్ గడ్డిమంది తాగి ఈ నెల 19న వరంగల్ ఎంజిఎంకు తరళించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారు. దుగ్గొండి పోలీసులు శవపంచనామా జరిపి దర్యాప్తు చేస్తున్నారన్నారు.




# క్షయ వ్యాధి (టీబీ) నిర్మూలన పై అవగాహన సదస్సు

**క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**

**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్**

*మహాదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాబర్ట్ కోచ్ మార్చి 24, 1882 సంవత్సరంలో మైకో బాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ ఇన్ఫెక్షియస్ ఏజెంట్ ను కనుగోన్నారు. ఇతనికి 1905 లో వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. కాబట్టి ఈరోజున మార్చ్ 24 న ప్రతీ సంవత్సరం క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవంగా జరుపుకుంటారు. క్షయ వ్యాధి



(టీబీ) మై కో బ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బాక్టీరియా వలన వస్తుంది. ఇది అంటువ్యాధి సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. క్షయ జబ్బు ఉన్నవారు తుమ్మిన, దగ్గిన ఇది గాలి ద్వారా వేరే వ్యక్తికి వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి లక్షణాలు ఆకస్మికంగా బరువు తగ్గడం, అలసట, ఆకలి మందగించడం, స్వల్ప జ్వరం, రెండు వారాలపాటు పొడి దగ్గుతో బాధపడుతూ ఉండడం వంటి లక్షణాలను లు కలిగి ఉంటారని వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని చేతులను శుభ్రంగా తరచూ కడగాలని, దగ్గినప్పుడు నోటిని రుమాలతో కప్పడం, వ్యాధి ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలకు దూరంగా ఉండటం, సరి అయిన వెంటిలేషన్ ని కలిగి ఉండడం, ప్రస్తుతం యువత దుమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని...లేని యెడల మనలో వ్యాధి నిరోధక వ్యవస్థ ను దెబ్బతిస్తుందని, జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఊపిరితిత్తిలోని క్షయ వ్యాధిని కఫ పరీక్ష ద్వారా గుర్తించవచ్చునని, దీంతోపాటు మోంంటెక్స్ ట్యూబర్క్యులిన్ చర్మపరీక్ష క్షయ వ్యాధిని నిర్ధారించడానికి వేగవంతమైన మార్గం అని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయ్ కుమార్, అధ్యాపక బృందం డాక్టర్ పోరిక రాజు, డాక్టర్ శ్రీనివాస్ వేముల రమేష్, డాక్టర్ మాధవి, శాఖమూరి రవీందర్,రమేష్, రాజేందర్, డాక్టర్ రజిత, మున్నయ్య, పరశురాములు, రవీందర్ మాధురి, రమ్య మరియు అధ్యాపకేతర బృందం శ్రీధర్, రవీందర్, కరీంబి, శివ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లేని నిరుద్యోగ యువతకు యువ వికాస పథకానికి అవకాశం కల్పించాలి

**బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్**

*మహాదేవపూర్, మార్చి 24, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వము యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకమును స్వాగతిస్తున్నామని, కానీ పథకం యొక్క అర్హత విషయాలు కొన్ని మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని మహాదేవపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ అన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతకి ఇబ్బంది లేకుండా మార్పులు చేర్పులు చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డును పరిగణలోకి తీసుకున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తాం అనే ప్రకటన విడుదల చేసిన తరువాత అర్హులైన అనేకమంది రేషన్ కార్డు లో నుండి వారి పేర్లను తొలిగించుకొని కొత్త రేషన్ కార్డు లకు అప్లై చేసుకున్నారు, వారికీ ఇప్పుడు ఆన్లైన్ సెంటర్ కి వెళ్తే రేషన్ కార్డు లో పేరు ఉంటేనే రాజీవ్ యువ వికస్ పథకానికి అర్హులని చెబుతున్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తెల్ల రేషన్ కార్డులు ఇంతవరకు అర్హులకు జారీ చేయలేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పథకాన్ని అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారికి కూడా అప్లై చేసుకునే అవకాశం ఇచ్చే విధంగా మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మనోజ్ కోరారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాటారం తహసీల్దార్ నాగరాజు**

**ప్రజావాణిలో 8 దరఖాస్తులు**

*కాటారం, మార్చి 24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 8 దరఖాస్తులు వచ్చినట్లు కాటారం తహసీల్దార్ ఏ. నాగరాజు తెలిపారు. దరఖాస్తులు వచ్చిన వాటిలో ఆరు దరఖాస్తులు రెవెన్యూ శాఖకు సంబంధించినవని, ఒకటి ఎక్సైజ్ శాఖకు, మరొకటి అగ్రికల్చర్ శాఖకు సంబంధించినవిగా తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు తో పాటు ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీఓ పిల్లి వీరస్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మోనిక, ఐకెపి ఏపిఎం లవ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ రాజశేఖర్ లతోపాటు ఆయా శాఖల అధికారులు, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కాటారం రైతు వేదికలో రైతు నేస్తం

*కాటారం, మార్చి 24, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని రైతువేదికలో నేడు ఉదయం 10గంటలకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారులు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. వేసవిలో పశుగ్రాస యాజమాన్యం అంశం పై వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని తెలిపారు. కావున సంబంధిత రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## రైతులకు బోనస్ డబ్బులు జమ చెయ్యాలి

**బీజేపీ కాటారం మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్**

*కాటారం, మార్చి 24, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ నాగరాజుకి రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్య లతో కూడిన వినతి పత్రంను అందజేయడం జరిగిందని బిజెపి కాటారం మండల అధ్యక్షుడు పాగే రంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. వరి ధాన్యం కొనుగోలు చేసి నెలలు గడుస్తున్న ప్రభుత్వం ఇంకా బోనస్ డబ్బులు జమ చేయలేదన్నారు. వెంటనే బోనస్ డబ్బులు జమ చేయాలని, పూర్తి స్థాయి రుణ మాఫీ చెయ్యాలన్నారు. అలాగే వర్ష కాలం రైతు భరోసా డబ్బులు ముందస్తుగా రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. కౌలు రైతులకు సంబందించిన రైతు భరోసాకి సంబందించిన విధి విధానాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని, అప్లై చేసుకున్న ప్రతి రైతుకి సబ్సిడీ యంత్రాలు, డ్రిప్, బోరు సౌకర్యం కల్పించాలని, అని లేని పక్షం లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు జిల్లెల్ల శ్రీశైలం, బొంతల రవీందర్ ముదిరాజ్, ఆత్మకూరి స్వామి యాదవ్, ఇంజమూరి సదానందం, చీర్ల అశోక్ రెడ్డి, కోటన్న పాల్గొన్నారు.

## ప్రజావాణిని వినియోగించు కోవాలి

**మహాముత్తారం తహసీల్దార్ దండు శ్రీనివాస్**

*మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త*



ప్రజావాణినీ వినియో గించు కోవాలని మహాముత్తారం తహసీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహాముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన మాట్లాడారు. ప్రజావాణిలో రెండు దరఖాస్తులను స్వీకరించినట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస రావు, వైద్యాధికారి డాక్టర్ సందీప్ కుమార్, ఏఓ అనూష, ఐసీడి ఎస్ సూపరవైజర్ నాగమణి, ఏఈవో శివ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

*మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త*



ప్రపంచ కక్షయ వ్యాధి నిర్మూల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మహాముత్తారం మండలంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎన్.సందీప్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ డి. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆరోగ్య వైద్య సిబ్బందికి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా కష్టపడి పని చేసినందుకుగాను మహా ముత్తారం మండలం నుండి ఎంపీహెచ్ఏలు రవీందర్, సులోచన, డీఈఓ సుమన్, ఆశ కార్యకర్త సుజాతలు ఉత్తమ సేవలందించినందుకు గాను జిల్లా కలెక్టర్ చే అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దీప్తి, డాకర్ హేమలత, గీతాంజలి, సుధా, మార్తాండ రావు, రాజు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**తహసిల్దార్ దండు శ్రీనివాస్**

**కస్తూరిభా పాఠశాలను తనిఖీ**

*మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని కస్తూరిభా పాఠశాలను మహాముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అయన సూచించారు. నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. వారివెంట స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎన్. సందీప్, తదితరులు ఉన్నారు.



# కేయూలో వికసిత్ భారత్ జిల్లాస్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు



**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :** వికసిత్ భారత్ జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు ఆదివారం సాయంత్రం కామర్స్ సెమినార్ హాల్లో గౌరవ అధ్యక్షులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.టీ. మనోహర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్. ఈసం నారాయణ, నెహ్రు యువక కేంద్ర డిస్టిక్ డిప్యూటీ ఆఫీసర్ అన్వేష్, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ రాధిక తిప్పాని ఆధ్వర్యంలో జ్యూరీ మెంబర్స్ ప్రొఫెసర్ ఎం.ఇస్తారి, పరశురాం, శ్రీధర్, హరిప్రసాద్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదిమంది విద్యార్థులను స్టేట్ లెవెల్ వికాసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌కి ఎంపిక చేసి ప్రకటించారు. ఈ పోటీలు మార్చి 22, 23వ తేదీల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ రెండు రోజుల్లో ములుగు, ఎటునాగారం, భూపాల్‌పల్లి, వరంగల్ ఈస్ట్ వెస్ట్ హనంకొండ నోడల్ జిల్లాలలో నుండి 92 మంది అభ్యర్థులు పాల్గొన్నారని తెలిపారు. ఈ 92మంది విద్యార్థులు ప్రతి ఒక్కరూ మూడు నిమిషాల పాటు"వన్ నేషన్ వన్ ఎలక్షన్" అనే థీమ్ పై ప్రసంగించి వారి యొక్క అమూల్యమైన మరియు వినూత్నమైన ఆలోచనలను భావిభారత సమాజ నిర్మాణానికి తోడ్పడే విధంగా సూచనలను, ప్రశ్నలను సంధిస్తూ యువత వారి యొక్క ప్రతిభాపాటవాలు వారి యొక్క పార్టిసిపేషన్ వల్ల మాత్రమే వికాసిత్ భారత్ అతి త్వరలో సహకారం అవుతుంది అనే విధంగా ప్రసంగించి సాయంకాలం వరకు పోటీల్లో పాల్గొని వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యూత్ ఈవెంట్నుసక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేయడం జరిగిందన్నారు. ఇందులో విజేతలుగా ఎంపిక కాబడ్డ విద్యార్థులు బి.సంధ్య బైరెడ్డి, ఎం. శ్రావ్య, శ్రీజ యాదవ్. కాలజ్ఞ, మహమ్మద్ హసన్, ఎం.శ్రావ్య, కార్తీక్, ఏ. వినీలా, అలేఖ్య, సిద్ధార్ధ్, రచన, శంకర్,కేయూ సెట్ ఈ పదిమంది విద్యార్థులు హైదరా బాద్ అసెంబ్లీలో జరగబోయే స్టేట్ లెవెల్ వికాసిత్ భారత్ యూత్ పార్లమెంట్లో పాల్గొంటారు. విద్యార్థు లందరూ రెండు విభాగాలుగా విడిపోయి మాక్ పార్ల మెంటును నిర్వ హించుకున్నారు. ఈ మాక్ పార్లమెంట్లో శ్రావ్య, స్పీకర్ గా, శ్రీజ జాదవ్ అండ్ టీం ప్రతిపక్ష వర్గంగా పవన్ కుమార్ అండ్ టీం అధికార వర్గంగా వ్యవహరించి 20మంది విద్యార్థులు మంత్రులుగా 20 మంది విద్యార్థులు ఎంపీలుగా చివరగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ప్రెసిడెంట్ వ్యవహరించి రూపాయలు 500కోట్లతో వన్ ఎలక్షన్ అనే బిల్లుని స్పీకర్ సమక్షంలో ఆమోదించడం జరిగింది. ఈ విధంగా మాక్ పార్లమెంట్ ని విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించుకొని వికసిద్భాగ్యుత్ పార్లమెంటుని ముగించారు.

# మాఊరికి మహిళల ఉచిత బస్సు వచ్చింది

**హనుమకొండ టూ కొలనపల్లి, కేశవపురం**

**సంబురలో చుట్టుపక్కల తండాలు గ్రామాల ప్రజలు**





**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 24** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు, ఏండ్ల నాటి కళ సహకారంకోలన్ పల్లి గ్రామం నుండి హన్మకొండ వరకు ప్రత్యేక బస్సు ను సర్వీస్ ను అంధిచిన లీలితి యశ్విని ఝాన్సీ రేడ్డి.బస్సు సౌకర్యం కల్పించండం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు ఈరోజు రాయపర్తి మండలం, కొలన్ పల్లి,గ్రామస్తులు గత కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారికి,తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, ఈరోజు కోలన్ పల్లి గ్రామ చిరకాల కోరికను నెరవేరుస్తూ కొల్లన్ పల్లి గ్రామం నుండి హన్మకొండ వరకు ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ కార్యక్రమంలో టెంకాయ కొట్టి పాల్గొన్నా. తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్‌రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి !!తమ గ్రామాల నుండి బస్సు సౌకర్యం అందించి నందున పాణ్య నాయక్ తండా, కృష్ణపురం, వాంగ్డోత్ తండా, కాట్రపల్లి, బురహాన్ పల్లి, జయరామ్ తండా, కులాన్పల్లి ఆరెగూడెం కేశవపురం మీదుగా హన్మకొండ పట్టణం వరకు గ్రామస్తులందరూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారికి మరియు తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గారికి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా,బ్లాక్ అద్యక్షులు హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు,ఈదులకంటి రవీందర్ మాట్లా డుతూ, ఈరోజు గ్రామస్తుల చిరకాల స్వప్నాన్ని ఎంతోకాలంగా గ్రామస్తులు, రైతన్నలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి,వారి అవసరాలు రీత్యా బస్సు సౌకర్యాన్ని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారు అందించడం పట్ల గ్రామస్తులు సహకారంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని, తెలిపారు. గ్రామస్తులు తమ అత్య అవసరాల కోసం, ప్రవేట్ వాహనాలు, ఉపయోగిస్తూ అనేక ఇబ్బందులు పడేవారని,గత పాలకులకు ఎన్ని వినతిపత్రాలు అంధిచిన ఫలితం సూన్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్ప కాలంలోనే,ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ,అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికీ ఊతమిచ్చిందని, మహిళ సాధికారకు మొదటి ప్రాధాన్యతనిస్తూ మహాలక్షి ౣ వంటి పథకాలతో ఉచిత బస్సు సౌకర్యాన్ని, అందించడమే కాకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, బస్సు సౌకర్యాలు అందించడమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ ప్రత్యేక బస్సు మండలంలోని పలు గ్రామల గుండా హన్మకొండ చేరుతుంది అని, విద్యార్థులు,దిన సరి కూలీలు ప్రజ్నలదురు ఈ అవకాశాన్ని సాధ్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో !!పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టిఎం కృష్ణమాచార్యులు,మరియు మండల నాయకులు రాజేశ్వర్, గిరిగాని రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు గుజే సుధాకర్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు చిలుముల్ల రాజు , గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు చిలుముల్ల రాజా శేఖర్ గ్రామ ముఖ్య నాయకులు ముక్కెర సంతోష్ , గర్వందుల భాస్కర్, గౌని యాకయ్య, గాజుల నరేందర్, పొగాకు యాకన్న, కోసన సోమిరెడ్డి, గోలి వెంకట్ రెడ్డి, పోస్ట్ సోమిరెడ్డి, కాసు కుమారు, మద్దెల కొమురయ్య, చేదలు బిక్షపతి , తూల యాదగిరి, తూల బిక్షపతి, తుళ్ళ రాజు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# మున్సిపల్ అధికారుల నిరక్ష్యం....

## దుర్గంధంతో కంపు కొడుతున్న హనుమకొండ ఆర్టీసీ బస్టాండ్

**మార్చి 24, ప్రభాతవార్త బాలసముద్రం :** రాష్ట్రంలోనే రెండో రాజధానిగా పేరుగాంచిన వరంగల్ జిల్లా హనుమకొండ హెడ్ క్వార్టర్ లో నిత్యం రద్దీగా ఉండే హన్మకొండ ఆర్టిసి బస్టాండ్ ప్రదేశం భరించలేని దుర్గంధంతో కంపు కొడుతోంది. వివరాల్లోకెళ్తే హనుమకొండ బస్టాండు టాయిలెట్స్ డ్రైనేజీ నుండి దుర్గంధ నీరు బయటకు రావడంతో బస్టాండ్ ఆవరణ మొత్తం కంపు కొడుతుంది. బస్టాండ్ వెలుపల మునిసిపల్ రోడ్డు డ్రైనేజీ క్లియర్ లేకపోవడంతో బస్టాండ్ వెలుపల మున్సిపల్ రోడ్డు క్రింద డ్రైనేజీ నీరు బస్టాండ్ లోని డ్రైనేజీకి లింకు ఉండటంతో డ్రైనేజీ నీరు నిండి బస్టాండ్ లోని డ్రైనేజీ నుండి దుర్గంధ నీరు బయటకు రావడంతో భరించలేని వాసనతో ప్రయాణికులు ముక్కు మూసుకుని లోపలి వెళుతున్నారు. ఇట్టి విషయాన్ని ప్రభాతవార్త ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లగా వారు అనేకసార్లు మున్సిపల్ అధికారులకు రాతపూర్వకంగా తెలియజేశామని అన్నారు. మున్సిపల్ అధికారుల నిరక్ష్య కారణంగా ఈ డ్రైనేజీ వాటర్ లీకేజీ వల్ల ప్రయాణికులు ఆ వాసన పీల్చడంతో జబ్బులకు గురయ్యే అవకాశం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి బస్టాండు వెలుపల డ్రైనేజీ సిస్టం సరిచేయాలని బస్టాండ్ కి వచ్చిన ప్రయాణికులు కోరుతున్నారు.






# క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.. కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త సుబేదారి:



క్షయ వ్యాధి నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి,24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని ఆమె తెలిపారు, క్షయ వ్యాధి నిర్మూలనకు గాను డాక్టర్లు సిఫారసు చేసిన ప్రకారం క్రమం తప్పకుండా మందులు నియోగించడంతో పాటు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఈ వ్యాధి ప్రాణాంతకమైన వ్యాధికాదని కలెక్టర్ తెలిపారు. (అవును మనం టీబి ని అంతం చేయగలం) భాగస్వాములు అందరూ సంకల్పంతో కృషి చేయడం, లోపాలను గుర్తించి సరిదిద్దడం ,మెరుగైన సేవలు అందించడం ద్వారా 2025 నాటికి టీ బి రహిత తెలంగాణ , భారతదేశం కోసం కృషి చేయడం జరుగుతున్నది. హనుమకొండ జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు గాను మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ గా హనుమకొండ ,ముల్కనూరు, పరకాల లో పనిచేస్తున్నాయి వ్యాధి నిర్ధారణ మరియు ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. జిల్లా క్షయ నివారణ కేంద్రంలో సిబి నాట్ ,ట్రూ నాట్ మిషన్స్, వ్యాధి నిర్ధారణ కోసం కాకతీయ వైద్య కళాశాలలో టీబీ కల్చర్ డిఎస్టి లేబరేటరీ పని చేస్తున్నది. ప్రతి టీబి వ్యాధిగ్రస్తునికి మంచి పోషకాహారం తీసుకు నేనెందుకు నెలకు రూపాయలు వెయ్యి రూపాయల నగదు,చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ చేయబడుతున్నది అలాగే ఖర్కోదెనటువంటి మందులు పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతున్నది. 2022లో టీబి కేసుల నమోదు గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకుగాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించడం జరిగింది . 2024లో టీబీలక్షణములు ఉన్న 22770 మందికి గాను 20956 (92!!) పరీక్షలు నిర్వహించడం జరిగింది.. టీబీ వ్యాధి నిర్ధారించిన 1848 మందికి చికిత్స అందించడం జరిగింది (హనుమకొండ ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 1088,పరకాల ట్రీట్మెంట్ యూనిట్ పరిధిలో 237,ముల్కనూరు పరిదిలో 208)అలాగే 774 మందికి నిక్షయ్ పోషణ ద్వారావారి చికిత్స కాలంలో నెలకు వెయ్యి రూపాయల చొప్పున వారి ఖాతాలో జమ చేయడం జరిగింది .2025 జనవరి నుండి ఇప్పటివరకు 363 కేసులు గుర్తించడం జరిగింది. డాక్టర్‌తో పాటు వారి సహాయకులు పూర్తిగా స్వచ్ఛందంగా సేవలు అందించాలని,క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి దినం సందర్భంగా 24 మార్చ్ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలకు అనుగుణంగా ఉదయం 9 గంటలకు భద్రకాళి టెంపుల్ ఆర్చ్ నుండి కాకతీయ వైద్య కళాశాల వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాధిగ్రస్తులకు స్వచ్ఛందంగా సేవలు అందిస్తామని ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.

**శాయంపేట, మార్చి 24, (ప్రభాతవార్త)** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గిరబోయిన రమణయ్య ఇటీవల మృతి చెందగా 1989 90 బ్యాచ్ కు చెందిన ఎస్ ఎస్ సి మిత్రులు జమ చేసిన రూ 50,000 సోమవారం శాయంపేట ఎస్బిఐ బ్యాంకులో మృతుడు రమణయ్య కూతురు గిరబోయిన సుస్మిత పేరుపై ఫిక్స్డ్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, బలబద్ర హైమావతి సంతోష్, దాసి రాజేందర్, కుసుమ ప్రసాద్, బాసని నాగభూషణం, బట్టు సుధాకర్, ఎస్ మల్లయ్య, పలబోయిన రామరాజు, బడుగు సత్యనారాయణ, పైడిమల రమేష్, శ్రీ కిషన్, నడిగోట్టు వీరస్వామి, బాబు, దుబాసి రవి, నాలికే ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ముంపు గ్రామాలకు ఎస్సారెస్పీ సాగునీరు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం

**ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని లక్నవరం ముంపు గ్రామాలైన రాయినిగూడెం. పంచాయత్కలపల్లి. కొత్తూరు దుబ్బగూడం పెగడపల్లి లాలయగూడెం. జగ్గన్నగూడెం అంకన్న గూడెం సర్వాపూర్ ఖన్నాయిగూడెం. గ్రామాలకు ఎస్సా రెస్పీ సాగునీరు ఇవ్వాలని అదనపు కలెక్టర్ వినతి పత్రం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన లక్నవరం ముప్పు గ్రామాలకు ఎస్సా రెస్పీ సాగునూరు ఇచ్చి గిరిజన ఇతర పేద రైతులను ఈ ఆసంగి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. సుమారు ఈ లోతట్టు గ్రామాలలో సుమారు 4000 ఎకరాల్లో వరి మొక్కజొన్న సాగు చేసినారు. వరి మొక్కజొన్న పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి అన్నారు. కావున నీటిపారుదల శాఖ అధికారులు. ప్రభుత్వం జోక్యం చేసుకొని లక్నవరం ముంపు రైతాంగమును ఆదుకోవాలని డిమాండ్ చేసినారు. సుమారు 20 రోజులపాటు లక్నవరం ముంపు గ్రామాల రైతులకు సాగునీరు ఎస్సా రెస్పీ కాల ద్వారా అందించాలని ప్రభుత్వం డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు చవిటి నారాయణ మంకిడి కృష్ణ ఆగమైన సాంబయ్య గొంది సాంబయ్య ఆగబోయిన పోతాయా. కొజ్జా పాపయ్య నాగయ్య డబ్బా కట్ల సాంబయ్య చెరుకుల రాజు దానసరి సాంబయ్య తవిటి సమ్మయ్య కవిటి స్వామి వంక సురేష్ అక్కల పోషాలు దొమ్మటి రాజేందర్ అక్కల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఎస్సా రెస్పీ నీళ్లు కావాలని కలెక్టర్ కార్యాలయం ముందు కూడా నిరసన తెలియజేయడం కూడా జరిగింది.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏఎస్పి



*ములుగు జిల్లా ప్రభాత వార్త,*

వెంకటాపురం పోలీస్ స్టేషన్ నేర నియంత్రణ పరిశోధనలో ఇంకా వేగం పెంచాలని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా సహకారంతో అసాంఘిక శక్తుల కార్య కలాపాలను అరికట్టాలని ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ అధికారులను ఆదేశించారు. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నేర నియంత్రణ పరిశోధన అంశాలపై సమీక్షి ంచి అందుకు అనుగుణంగా ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి 5 ఎస్ వర్టికల్ పరంగా మెన్ యొక్క పనితీరు, వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నిఘా నేత్రాలైన సి.సి.టి.వి ల పనితీరుని కమాండ్ కంట్రోల్ ద్వారా చెక్ చేశారు. అదేవిధంగా అధికారులు ఎల్లవేళలా అప్ర మత్తంగా, సన్నద్ధంగా ఉండాలని, సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ములుగు జిల్లాలో మావోయిస్టుల కదలికలపై అనునిత్యం దృష్టి సారించాలని, గ్రామాలలో వారి రాకపోకలపై కన్నేసి ఉంచాలని, మావోయిస్టులు అమాయక ఆదివాసి ప్రజలను ప్రభావితం చేయకుండా కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గతంలో కేసులలో అరెస్ట్ అయిన మావోయిస్టు పార్టీ సభ్యులను, సానుభూతిపరులను అనునిత్యం పర్యవేక్షి స్తుండాలని ఆదేశించారు. వెంకటాపురం గోదావరి నది పరివాహక ప్రాంతమైనందున ఇసుక అక్రమ రవాణా పై దృష్టి సారించాలని, అక్రమంగా ఇసుక తరలించే వారి పైన కఠిన చర్యలు తీసుకోని వాహనాలను సీజ్ చేయాలని, వారికి సహకరిస్తున్న వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని, గోదావరి ఇసుక క్వారీ లపై న ఆకస్మిక తనిఖీ లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సి.ఐ బండారి కుమార్, వెంకటాపురం ఎస్.ఐ కె. తిరుపతి రావు, సివిల్, మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## చల్లగురుగుల మల్లయ్యకు ఉగాది పురస్కారం

*ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :*

హన్మకొండ జిల్లా దుర్గంపేట శివారులోని ఎన్.ఎస్.ఆర్.కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన సేంద్రీయ రైతుల అవగాహన సదస్సులో ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య ఉగాది పురస్కారం అందుకున్నాడు. ఏ విధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, సహజ సేంద్రీయ పద్ధతిలో తనకు ఉన్న ఎకరం విస్తీర్ణం పొలంలో 15 రకాల దేశవాళీ వరి వంగడాలను అభివృద్ధి చేస్తున్నందుకు గాను ఉత్తమ సేంద్రీయ రైతు పురస్కారం పొందడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిరికొండ తిరుపతి రావు, విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్.జలపతి రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు తదితర అతిథుల చేతుల మీదుగా పురస్కారం అందజేయడం జరిగింది. రసాయనిక ఎరువులు, పురుగు మందుల అవశేషాలు తినే ఆహారంలో ఉండడం చేత అనారోగ్య సమస్యలు కలుగుతున్న క్రమంలో గో ఆధారిత, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులను సంప్రదించి ప్రకృతి వ్యవసాయం పై ఆసక్తి కలిగి, సేంద్రీయ వ్యవసాయం చేసి ఆరోగ్య పరంగా మెరుగైన ఫలితాలు సాధించాడు. మణిపూర్ బ్లాక్, నవార వరిని పండించి, బియ్యానికి పాలిష్ వేయకుండా ఆహారంగా ఉపయోగించడం వలన అనేక అనారోగ్య సమస్యలు తొలగిపోయినట్టు చెప్పారు. కేవలం సెలవు రోజుల్లోనే పొలం పని చేస్తూ వరిని పండించడం జరుగుతోందని చెప్పడమైనది.



## ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు భారత నాణ్యతా ప్రమాణాల బ్రోచర్ల అందజేత

*ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :*



ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు ఆహారం మరియు సరఫరాల మంత్రిత్వ శాఖ వారిచే వితరణ చేయబడిన ఖిభారత నాణ్యతా ప్రమాణాలఖి బ్రోచర్లను ములుగు జిల్లా లోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. భారత నాణ్యతా ప్రమాణాల సంస్థ వివిధ రకాల వస్తువులు, వాహనాలు, పరికరాలు, పనిముట్లు, తిను బండారాలు, ఆహార ఉత్పత్తులు, వంటనూనెలు, ఆభరణాలు, వస్త్రములు, మందులు, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు లాంటి అనేక రకాల ఉత్పత్తుల తయారీ కోసం నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేసి ఆయా కంపెనీలకు అమ్మకం లైసెన్సు మరియు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. అమ్మకం ధర, తయారీ తేది, కాల పరిమితి, వారంటీ, గ్యారంటీ మొదలగు నాణ్యతా ప్రమాణాలను వినియోగదారులు తనిఖీ చేసుకొనుటకు ఉపయోగపడే బిస్ కేర్ యాప్ ఉపయోగం మొదలగు వివరాలతో కూడిన బ్రోచర్లను ఉమ్మడి భూపాలపల్లి వినియోగదారుల మండలి ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండలి అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య, కార్యకర్తలు సంగ రంజిత్, చుంచు రమేష్, ఇప్పలపెల్లి రమేష్, చల్లగురుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల సెంటర్ ల పర్యవేక్షణ విద్యార్థులకు ఇబ్బందులు కల్గించవద్దు.

మంగపేట ఎస్ఐ.



**మంగపేట మార్చి24, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సోమవారం మంగపేట ఎస్ఐ. టీవీఆర్ సూరి పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందని దానిని ఎవరూ అతిక్రమించ వద్దని. ఆయన హెచ్చరించారు. మంగపేట మండలంలోని కమలాపురం, మంగపేట, రాజుపేట గ్రామాల్లో ఉన్న పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

## ఇసుక లారీ ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)*



ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామం లో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మృతి చెందిన వారి వివరాలు వీరాపురం గ్రామానికి చెందిన చల్లూరి గోపాల్ అని గ్రామస్తులు గుర్తించారు. అతను గొల్లగూడెం నుండి వీరాపురం కాలినడకన వెళ్తుండగా చర్ల నుండి వెంకటాపురం వైపు వెళ్తున్న ఇసుక లారీ ఢీకొట్టడంతో గోపాల్ అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి సమాచారం తెలియాల్సి వుంది.

## చలో హైదరాబాద్ కార్యక్రమ వాయిదా

*ములుగు, మార్చి 24, ప్రభాతవార్త ,:*



కూనంనేని సాంబశివరావు ద్వారా ఈరోజు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి , సలహాదారు వేంనరేందర్ రెడ్డిని, మరియు మంత్రివర్యులు సీతక్కని మరియు కాంగ్రెస్ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినతి పత్రాలు అందించడం జరిగినది. ఇందులో అందరూ స్పందించి వేతనాలు పెంచడానికి తీవ్రంగా క్రుషిచేస్తాము అన్నారు. అలాగే కోడిగుడ్లు ప్రభుత్వం సరఫరా అంగన్వాడీ కేంద్రాల వలె చేయించడానికి తప్పనిసరిగా క్రుషి చేస్తాము అందుకు గాను మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేయకండి సమస్యలు పరిష్కారం చేస్తాము అన్నారు అంతా సానుకూలంగా ఉన్నందున ప్రస్తుతం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షురాలు, పి ప్రేంపావణి, ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్షి ్మ, ఉపాధ్యక్షులు తోపునూరి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలి

సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి...

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి పిలుపునిచ్చారు . సోమవారంవిప్లవ వీరుడు స్వతంత్ర పోరాట నాయకులు షహీద్ భగత్ సింగ్ 94 వ వర్ధంతి సభను పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం భగత్ సింగ్ సుక్దేవ్,రాజ్ గురు, లు పోరాడారని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడ లాడించిన దీరులని కొనియాడారు . దేశం కోసం దేశ ప్రజల విముక్తి కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉరికంభం ఎక్కారిని పేర్కొన్నారు. దేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాల కావాలని ఆర్థిక అసమానతలు లేని సమాజం నెలకొల్పబడాలని కలలుగన్నారని పేర్కొన్నారు.ఏ లక్ష ్యం కోసం పని చేశారో ఆ లక్ష్యాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి కులమతాల మధ్య చిచ్చు పెడుతూ భారత ప్రజలని అధోగతి పాలు చేసారని అన్నారు. యువత దేశభక్తి యుత భావాలను పెంపొందించుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విద్య



ఉపాధి హక్కుల కోసం పోరాడాలని కోరారు.భగత్ సింగ్ రాజ్గురు సుక్దేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరో స్వతంత్ర పోరాటానికి సన్నద్ధం కావాలని వారి ఆశయ సాధన కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కొట్టే కృష్ణారావు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పిట్టల అరుణ్ మండల కమిటీ సభ్యులు సామ మహేష్ ,కందుల శ్రావణ్, చిన్నపల్లి అశోక్,కడారి అశోక్, సిరిపల్లి జీవన్ ,భాను ప్రసాద్, పాసి కంటి గణేష్, మొగిలి, పురుషోత్తం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్..చిత్రా మిశ్ర.



**ఏటూరునాగారం రూరల్,మార్చి 24, ప్రభాతవార్త :** సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (15) దరఖాస్తులను ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్ర కి స్వయంగా దరఖాస్తులు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వి శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐటిడిఏ, ఏ అనిల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్డిసి ఐటిడిఏ, ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్ఐటిఐ, వెంకన్న డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఓఎఫ్ఆర్, శేషి కుమార్ జూనియర్ అసిస్టెంట్ జీసీసీ, సంబంధిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.

*మంగపేట మార్చి24, ప్రభాత వార్త.*



భాదిత కుటుంభానికి దశదినకర్మలకు రూపాయలు 15,000 వేలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు ఈరోజు మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధన్నూరి పోతురాజు కుమారుడు సాయి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో దురదృష్టవశత్తు స్వర్గస్థులు అవ్వగా వారి నివాసం వద్ద కు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయన చిత్రపఠనికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘంటించి అయన దశదిన కర్మలకు ఆర్థిక సహాయం చేసి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని భరోసా నిచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్న మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలకమర్రి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు,జిల్లా ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి దీగొండ కాంతారావు, గంగినేని శేషుగిరిరావు బస్సారికాని నాగార్జున, మైప లాలయ్య,పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాజీసర్పంచ్, చిన్నపెల్లి రాంబాబు, బస్సారి హరికృష్ణ, మోడెం సత్యం, చీమల శ్రీనివాస్, బోడ జయరాజు, బోడ బొర్రయ్య, శివ ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మైల జయరామ్ రెడ్డీ

*మంగపేట మార్చి24, ప్రభాత వార్త*



రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు సోమవారం మంగపేట మండల రాజుపేట గ్రామం లో ఇటీవల రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క చొరవ తో మంగపేట మండలానికి 3.60 (మూడు కోట్ల అరవై లక్షల రూపాయలు ) నిధులను మంజూరు చేయగా రాజుపేట గ్రామానికి 25 లక్షల రూపాయల గ్రాంట్ ను కొబ్బరికాయ కొట్టి పనులను మైల జయరామ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిని జాతరలో మిస్సైన భక్తుడు...

ఊరట్టం అడవుల్లో శవమై కనిపించె,

నెలరోజు ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు

పశువుల కాపరుల తెలపగ గాలించిన పోలీసులు,

పోలీసుల సేవలు మరువలేని వని హర్షం

**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి24)** మినిజాతరలో,,,,,మిస్సైన భక్తుడు ఊరట్టం అడవుల్లో శవమై కనిపించెను, పశువుల మేతకోసం గ్రామస్తులు అడవులకు వేల్లేది. రోజువారీ క్రమంలో ఊరట్టం గ్రామస్తులు ఆదివారం పశువులను తోలుకుని అడవికి వెల్లెను. ఒక మృతదేహం కనిపించగా ఈవిషయం గ్రామస్తులకు తెలపగా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై తనసిబ్బందితో అడవులకు వెల్లివెతికెను. ఎండిన ఆకులలో మృతదేహం కనిపించగా పరిలించెను వరంగల్ కుచెన వ్యక్తిగ గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపెను. ఎండ తీవ్రత వలన ఆహారం, నీల్లులేక గుర్తు పట్టకుండా ఉన్నాడు. జాతరకొచ్చి తప్పిపోయి శవమైకనిపించెను!! మినిమేడారం జాతరకు కుటుంబం అంతావచ్చామని మృతుడి బార్య





రోదించెను. మతిస్థిమితం లేనివ్యక్తని జాగారత్తగ చూసేది. ఉన్నట్టుండి తప్పిపోయిండు. ఫిబ్రవరి 13 మినిజాతరలో జబ్బ సారంగం( 60) ఆందోళన చెంది వరంగల్ వెల్లాము. ఖానాపురం మండలం నర్సంపేట దగ్గర అని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. జాతర అనంతరం శవమై కనిపించాడని కన్నీటీపర్యంతం అయ్యారు. శవం పోస్టుమార్టం అనంతరం విషయాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. ఎండతీవ్రత బాగా ఉన్నప్పిటికి పోలీసులు అడవుల్లో గాలించడం మామూలు విషయం కాదని ఊరట్టం, మేడారం, కొత్తూరు, తాడ్వాయి గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల సేవలను కొనియాడారు.

## చింత చెట్టు నుండి జారిపడి వ్యక్తి దుర్మరణం

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 24** నీలగిరి స్వామి తండాకు చెందిన నేతావత్ నిమ్మ(35) కూలి వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపేవాడు అదేవిధంగా కూలి కోసం ఇల్లందా లో చింతచెట్టు ఎక్కి కాయ దులుపుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద ఉన్న బండమీద పడి తలకు బలమైన గాయం జరిగింది. కింద పడడంతోనే తలచింద్రమై స్పాట్లోనే చనిపోయాడు. సుమారు మూడున్నర నుంచి నాలుగు గంటల సమయంలో,నేతవాత్ నిమ్మ ఇతనికి, నేతాబాద్ శారద భార్య పిల్లలు ఇద్దరు ఏడు ఐదు సంవత్సరాల పిల్లలు ఉన్నారు. దీనితో వారి యొక్క కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. నీలగిరి స్వామి తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి ఘన సన్మానం

*హసన్ పర్తి, మార్చి 24, ప్రభాతవార్త.*

వరంగల్.ఖమ్మం,నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ గా ఇటీవల ఘనవిజయం సాధించిన పింగిళి శ్రీపాల్ రెడ్డికి డైట్ కళాశాల 199293 క్లాస్ మేట్స్ ఘనంగా సన్మానించారు. ఎర్రగట్టు గుట్టలోని మిత్ర పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నా విజయంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి నేను లైఫ్ టైం రుణపడి ఉంటానని, అదేవిధంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మీరు ఇచ్చిన అవకాశంతో 24/7 అందుబాటులో ఉండి విద్య,సామాజిక సమస్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సమావేశానికి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మా చిన్న నాటి మిత్రుడు, క్లాస్ మేట్ శ్రీపాల్ పది సంవత్సరాల సర్వీస్ తృణప్రాయంగా వదిలి పెట్టి ప్రజాక్షేత్రంలోకి రావడం చాల సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ముందుగా హాజరైన మిత్రులు అందరు ప్రతి ఒక్కరు ఆయా సంఘాలకు,వ్యక్తిత్వాలకు అతీతంగా 32సంవత్సరాల మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు.అనంతరం హర్షధ్వానాల మధ్య సన్మాన పత్రం మిత్రుడు ఆనందాచారి పఠనం చేయగా శ్రీపాల్,అయన సతీమణి డాక్టర్ నవితను శాలువా,గజమాల మెమెంటో తో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో డి రమేష్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్,బిల్లా సుధీర్ రెడ్డి, శ్రీనాధ్, డాక్టర్ సదయ్య, ఏ.మల్లయ్య, సౌభాగ్యలక్షి ్మ వేదికను అలంకరించగా స్టేజి యాంకరింగ్ కృష్ణవేణి, సరళ, శ్రీధర్, వసుందర చేసారు. ఇంకా కార్యక్రమంలో భానుప్రకాష్ రెడ్డి, చల్లా రాజిరెడ్డి, గోలి నవీన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేశ్, కోలా శంకర్, అలివేలు మంగ, శ్రీనివాస్, సరిత,లక్ష్మారెడ్డి, డాక్టర్ లక్ష ్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.శ్రీపాల్ సన్మానం కనుల నిండా తిలకించిన తల్లి,తండ్రులు ఉబ్బితబ్బి పోయారు.సభ ప్రాంగణం మిత్రుల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా కమనీయంగా జరిగింది.



# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పిహెచ్సి వైద్యాధికారిణి**

**డాక్టర్ మంతెన మోని**

**కాటారం మండలంలో**

**క్షయవ్యాది నిర్మూలన**

**అవగాహన కార్యక్రమాలు**

*కాటారం, మార్చి 24, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆయుష్మాన్ మందిరాలలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మంతెన మోనిక మాట్లాడుతూ..క్షయ వ్యాధి (టీబి)ని తరిమి కొడదాం మన అందరి పంతం..టీబి అంతం... అని తెలియజేశారు. ప్రతి ఒక్కరిపై దృష్టి టీబి రహిత తెలంగాణకై కృషి క్షయ వ్యాధి గుర్తింపునకు రెండు వారాలకు మించి దగ్గు మరియు తీవ్రమైన జ్వరం రాత్రిపూట చెమటలు పట్టడం ఆకలి తగ్గటం బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే క్షయ వ్యాధిని గుర్తించవచ్చని అన్నారు. ఈ క్షయ వ్యాధి ఇది తుంపర్ల ద్వారా వస్తుందని, ఒకరి నుండి ఒకరికి వస్తుందని, రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్లయితే తప్పకుండా క్షయవ్యాధి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. ఈ క్షయ వ్యాధిని తెమడ కల్లె స్ఫూటం పరీక్ష చేసుకోవాలని, కేవలం దగ్గు ఒకటే టీబీ లక్షణం కాదని, తెమడలో రక్తం పడటం, అలసట మరియు నీరసం, చాతిలో నొప్పి మరియు జ్వరం, తేమతో కూడిన దగ్గు గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు రాత్రిపూట చెమటలు పట్టడం మరియు ఏదైనా శరీర భాగంలో వాపు రావడం శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పులాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ తెమడను పరీక్షకు సంబంధించినటువంటి కొలత ప్రామాణికంగా ట్యూబ్ లో ఉదయము లేవగానే పరిగడుపున బాగా గాలి పీల్చుకొని దగ్గి కొలత ట్యూబ్ లో తెమడను పట్టాలని, ఇట్టి పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చేయబడతాయని తెలిపారు. మందులు కూడా పూర్తిగా ఉచితంగా ఇవ్వబడుతాయన్నారు. టీవీ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించనట్లయితే ఎండిఆర్ గా మరియు ఎక్స్ డిఆర్ గా తీవ్రంగా వ్యాప్తి చెందుతుందన్నారు. టీబీ ఉన్న వ్యక్తి ఎక్కడపడితే అక్కడ ఉమ్మ కూడదని, మాస్క్ ను తప్పనిసరిగా వాడాలని, క్షయ వ్యాధి ఉన్న వ్యక్తి నుండి దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా వేరొక వ్యక్తికి తొందరగా వ్యాప్తి చెందుతుందన్నారు. క్షయవ్యాధి నిర్ధారణ కాగానే వెంటనే 6 నెలలకు సరిపడా మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పూర్తిగా ఉచితంగా ఇస్తారన్నారు. టీబీ వ్యాధిని అశ్రద్ధ చేసినట్లయితే ఇది అందరికీ తొందరగా వ్యాప్తి చెందుతుందని, ఇట్టి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిగా ఉచితంగా చేయబడతాయన్నారు. క్షయ వ్యాధి ఉన్న వ్యక్తికి సంబంధించిన కుటుంబ సభ్యులకు కూడా అందరూ పరీక్ష చేసుకోవాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే చికిత్స పూర్తయ్యే వరకు నిక్షయ్ పోషణ్ అభియాన్ కేంద్రం ద్వారా ప్రతి నెల రూ.1000 భత్యం లభిస్తుందన్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉన్నట్టయితే ఆరోగ్య కార్యకర్తలను గాని, ఆశా కార్యకర్తలను గాని సంప్రదించాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమాలలో స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మోనిక, డాక్టర్ కే హారిక, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ తిరుపతి రెడ్డి, డాక్టర్ గీత, డాక్టర్ వందన, డాక్టర్ సుమన్, స్టాఫ్ నర్స్ కృపావరం, ఫార్మసిస్ట్ రషియా, ల్యాబ్ టెక్నీషియన్ పుష్ప, హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు , టీ. సమ్మయ్య, హెల్త్ సూపర్వైజర్ సరళ, ఏఎన్ ఎం లు సిహెచ్ సరోజన, జై నిర్మల, జి సరళ, కే రజిత, పి రజిత, పి రజిని, టీ నాగరాణి, డీపీవో ప్రవీణ్, ప్రజలు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో కోనంపేట స్మశాన వాటిక..!

**తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు..**

**చర్యలకు ఆదేశించిన తహసీల్దార్ శ్రీనివాస్**

**ఏకంగా ప్రభుత్వ ప్రాపర్టీ పైనే కన్నేసిన కేటుగాళ్లు...!?**

*మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త*





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కోణంపేటలో గల స్మశాన వాటిక కబ్జాకోరల్లో కొనసాగుతుంది. గ్రామానికి చెందిన కొంతమంది స్మశాన వాటికను కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారు. దీనితో గ్రామస్తులు మహాముత్తారం తాసిల్దార్ డి. శ్రీనివాస్ కు సోమవారం ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ సిబ్బందిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది కోనంపేట స్మశాన వాటిక వద్దకు వెళ్లి చూడగా భూమిని చదును చేసినట్లు తేల్చి చెప్పారు. అట్టివారిని గుర్తించదంతో పాటు భూమి చదునుకు ఉపయోగించిన వాహనాన్ని అదుపులోకి తీసుకొని చర్యలు చేపట్టాలని మహాముత్తారం ఎస్సైకి సిఫారసు చేసినట్లు సమాచారం.

## మిల్లెట్ కౌంటర్ ప్రతిరోజూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



మిల్లెట్ కౌంటర్ ప్రతి రోజు కలెక్టరేట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ డిఆర్డిఓకు సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ కౌంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిల్లెట్ (సిరిధాన్యాలు) కౌంటర్ ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించే దిశగా మిల్లెట్ ఉత్పత్తుల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. కలెక్టరేట్ కు అనునిత్యం ప్రజలు వస్తుంటారని, అలాగే ప్రభుత్వ సిబ్బంది, కుటుంబ సభ్యులు కూడా వినియోగించాలని మిల్లెట్స్ వినియోగం వల్ల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వ సిబ్బందికి ఈ కౌంటర్ ఉపయోగపడుతుందని, కావున ప్రజలు మిల్లెట్ ఉత్పత్తులను సులభంగా తీసుకోవడానికి కలెక్టరేట్ ప్రాంగణంలో నిరంతరంగా ఈ కౌంటర్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లెట్స్ తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు పెరుగుతాయని, ఈ చర్య రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ షెడ్ యాత్రను విజయవంతం చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ఈ నెల 29వ తేదీన జిల్లాలో నిర్వహించే వాటర్ షెడ్ యాత్ర ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు మందిరంలో వివిధ శాఖల అధికారులతో వాటర్ షెడ్ యాత్ర నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి వినియోగం, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఈ నెల 22 న అదిలాబాదు లో మొదలైన యాత్ర 29వ తేదీన మన జిల్లాలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని రేగొండ, పలిమల, మల్హర్ మండలాల్లోని మండలానికి రెండు గ్రామాల చొప్పున ఈ యాత్రను నిర్వహించడం జరుగుతుందన్నారు. నీటి పరిరక్షణ, సాగునీటి వనరుల పునరుద్ధరణ లక్ష్యంగా "వాటర్ షెడ్ యాత్ర" చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. నీటి నిల్వలను మెరుగుపరచడం, భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం, రైతులకు నీటి సదుపాయం అందించడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ వాటర్ షెడ్ యాత్రలో లైన్ డిపార్ట్ మెంటు అధికారులతో పాటువ్యవసాయ శాఖ, విద్యాశాఖ, పంచాయితి రాజ్, ఉద్యానవనశాఖ, భూగర్భ జల శాఖ, నీటి పారుదల శాఖ, ఆర్ డబ్ల్యూఎస్ శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ప్రజలలో నీటి వినియోగం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రచారరథం కేటాయించిన గ్రామాలలో తిరగడం జరుగుతుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర నిర్వహించే గ్రామాలలో నీటి వినియోగం పై ఫోటో ఎగ్జిబిషన్, మహిళ సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన ఉంటుందని, మొక్కలు నాటడం, ఇంకుడు గుంతల నిర్మాణం, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డిఈవో

*బయ్యారం,మార్చి24,ప్రభాతవార్త:*



బయ్యారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదొవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సోమవారం పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. గదులలో శానిటేషన్, త్రాగునీటి వసతి, ఉండేవిధంగా నిర్వహకులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో పలు సమస్యల గురించి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మెబైల్‌ఫోన్, ఎలాక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాసి వందశాతం ఉత్తీర్ణత సాదించాలన్నారు. వారి వెంట ఎంఈవో దేవేంద్రచారి, గార్ల,బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది దినేష్, రజిని పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న "పది" పరీక్షలు

**- జిల్లా వ్యాప్తంగా**

**99.94శాతం హాజరు**

**- జిల్లా విద్యాశాఖ**

**అధికారి యం.రమేష్**

*జనగామటౌన్, మార్చి 24 ప్రభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా మూడవరోజు సోమవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జిల్లా మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన తృతీయ భాషా (ఆంగ్లము) పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6206మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 6202మంది (99.94శాతం) విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పదవ తరగతి పరీక్షాకేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ క్రాస్ పల్లగుట్ట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ఘన్‌ఫూర్ హోలిక్రాస్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షాకేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించినట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జనగామలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఎ అండ్ బి లను సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. రాష్ట్ర పరిశీలకులు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పల్లగుట్ట క్రాస్ పరీక్షాకేంద్రాన్ని తనిఖీచేసినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ బచ్చన్నపేట, జనగామలోని పరీక్షాకేంద్రాలను సందర్శించగా, జనగామ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.రవికుమార్ జనగామలోని పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అదేవిధంగా ప్రత్యేక తనిఖీ బృందాలు జిల్లాలోని 17పరీక్షాకేంద్రాలను సందర్శించి తనిఖీలు చేసినట్లు డీఈవో రమేష్ తెలిపారు.

# డిఆర్‌సిసి కేంద్రం సామర్థ్యాన్ని పెంచాలి

**బల్దియా మేయర్**

**గుండు సుధారాణి**

**విండో కంపోస్ట్ యూనిట్‌ను,**

**కాంపోస్ట్ యార్డును ఆకస్మిక తనిఖీ**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



స్వచ్ఛ సర్వేక్షన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి సోమవారం గ్రేటర్ వరంగల్ పరిధిలో ఉన్న ప్రాసెసింగ్ యూనిట్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం హనుమకొండ లోని అంబేద్కర్ గెస్ట్ హౌస్ వద్ద గల విండో కంపోస్ట్ యూనిట్ను మేయర్ సందర్శించి నిర్వహిస్తున్న లాగ్ బుక్ లు , సామర్థ్యాలను పరిశీలించి ప్రస్తుతం చేస్తున్న ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచాలన్నారు. అనంతరం బాల సముద్రం లో గల కాంపోస్ట్ యార్డు లో మేయర్ డి ఆర్ సి సి కేంద్రం తో పాటు కంపోస్టు యూనిట్, వర్మి కంపోస్టు తయారీ ప్రాంతం, కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి పటిష్ఠ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కొబ్బరి బొండా లను ప్రాసెస్ చేయడం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని కోకో పిట్ యూనిట్ లో ముందుగా కొబ్బరి బొండాంల నుండి పీచు (కాయర్) ఉత్పత్తి చేస్తారని కొబ్బరి బోండాం లనుంది వచ్చే కొబ్బరి పీచు ను హార్టికల్చర్ విభాగం వారు మొక్కల కు ఎప్పటికీ నీరు అందేవిధం గా (డ్రిప్ మాదిరి )కొబ్బరి పీచు ను నీటి లో ముంచి మొక్క వేర్ల ప్రాంతం లో ఉంచడం ద్వారా ఎక్కువ సమయం మొక్కకు నీరు అంది ఏపుగా ఎదుగుతుందని దిండ్లు పరుపులు సోఫా సెట్ లలో, ఎయిర్ కూలర్ లలో మేష్ గా వేసవి కాలం లో వేడిని నివారించడానికి రేకుల పైకప్పు మీద కొబ్బరి పీచు తో తయారు చేసిన మ్యాట్ లను వాడతారని వాటి పైన నీటిని చల్లడం ద్వారా చల్లగా ఉంటుందని కోకో పిట్ యూనిట్ నిర్వహణ ద్వారా 10 మంది ఎస్ హెచ్ జీ మహిళలు ఉపాధి పొందుతున్నారని కోకో పిట్ యూనిట్ ను బలోపేతం చేయడానికి వరంగల్ ప్రాంతంలో కోకోపిట్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర పరిధిలో కొబ్బరిబోండాల వ్యాపారాలు నిర్వహిస్తున్న వారితో ప్రజారోగ్య శాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేసి నగర వ్యాప్తం గా వినియోగించిన కొబ్బరి బొండాలను కోకో పిట్ యూనిట్ కు చేర్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను మేయర్ పరిశీలించారు. డి ఆర్ సి సి కేంద్రానికి ప్రతిరోజు ఒక టన్ను పొడి చెత్త చేరేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ ఆటో దారులు పొడి చెత్తను తప్పనిసరిగా అందజేయాలని అన్నారు. తడి చెత్త ను కంపోస్టు ఎరువుగా మార్చిన అనంతరం వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసే ప్రాంతం లో పర్యటించి ఎరువు తయారి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కోకా పిట్ యూనిట్ ను పరిశీలించి ప్రతి రోజూ ఉత్పత్తి అయ్యే కొబ్బరి ఉత్పత్తులను అడిగి తెలుసుకుని ప్రస్తుతమున్న ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని ఆదేశించారు. బయో మీథనైజేషన్ ప్లాంట్ ను వెంటనే మరమ్మతులు చేసి నిర్వహనలోకి తీసుకోవాలని సీఎంహెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ లు సంపత్ రెడ్డి , అనిల్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన కాలుష్యంపై అవగాహన కల్పించేందుకు సైకిళ్లపై దేశ పర్యటన

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వాహన కాలుష్యం పై అవగాహన కల్పించేందుకు కొత్తగూడెం యువకులు పందు రాథోడ్, రాజు సైకిళ్లపై దేశ పర్యటనకు బయలుదేరారు. ఖమ్మం నుండి బయలుదేరి సోమవారం ఉదయం వరంగల్లోని కిలా వరంగల్ కోట, శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని, హనుమ కొండ లోని ప్రముఖ చారిత్రాత్మకమైన వేయి స్తంభాల గుడికి చేరుకున్న యువకులకు ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్, బ్రహ్మశ్రీ శ్రీ నాగిళ్ల వేణు శర్మ ఈ ఇరువురు కలిసి యువకులను సన్మానించారు. ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలోని నేటి యువతరానికి ఇలాంటి యువకులు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని... ఈ యువకులు దేశంలోని ప్రముఖ చారిత్రాత్మకమైన కట్టడాలను దర్శించుకుంటూ... ఆలయ విశేషాలను తెలుసుకుంటూ, దేవాలయాలకు వచ్చేటువంటి భక్తులకు కాలుష్య నివారణకు తీసుకోవాల్సినటువంటి సూచనలను తెలియజేస్తూ ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ యువకులకు దేశంపై, దేశంలో ఉన్నటువంటి ప్రజలపై ఉన్నటువంటి ప్రేమ చాలా గొప్పదని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ నాగిళ్ల వేణు శర్మ గారు యువకులకు భోజన వసతి తో పాటు ప్రయాణంలో వేసుకోవడానికి బట్టలు, పండ్లు, మంచినీటిని అందించడం జరిగింది. మీడియా ద్వారా యువకుల పర్యటనకు సంబంధించిన విషయం తెలుసుకున్న ప్రజలు వీరికి స్వాగతం పలుకుతూ కనీస అవసరాలను తీర్చే బాధ్యతను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని నాగిళ్ల వేణు శర్మ కోరారు.



## ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు, డి ఏ వెంటనే విడుదల చేయాలి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు బకాయిలు ఉన్న పెండింగ్ బిల్లులు, డి ఏ లు వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్, వరంగల్ జిల్లా శాఖ విస్తృతస్థాయి సమావేశం సోమవారం రంగశాయిపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ హాజరైనారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి సమావేశాన్ని సమన్వయ పరచగా ముందుగా పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ అవసరాల కొరకు పెట్టుకున్న సరెండర్ లీవులు, జిపిఎఫ్ లోన్లు, మరియు ఫైనల్ సెటిల్మెంట్లు గత రెండు సంవత్సరాలుగా రాక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, ఈ మార్చి 31 లోపు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని, డిమాండ్ చేశారు. అలాగే 2024 మార్చి నుండి పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని వీటి కొరకు రిటైర్డ్ ఉద్యోగులు కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకోవడం విచారకరమని, ఉపాధ్యాయులు తమ వేతనం నుండి దాచుకున్న డబ్బులు ఇవ్వకపోవడం ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేకపోవడం అని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 5 డీ ఏ లు పెండింగ్లో ఉండడం విచారకరమని, జూలై 2023 నుండి ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, డి ఏ లు అడిగితే వేతనాలు ఇవ్వడమే ఇబ్బందిగా ఉందని డి ఏలు అడగవద్దని సాక్షాత్తు సీఎం అసెంబ్లీలో ప్రకటించడం శోచనీయమని ముఖ్యమంత్రి గారి వ్యాఖ్యలు ప్రభుత్వ దీనస్థితిని తెలియజేస్తున్నాయని, డి ఏ లు ఉద్యోగుల హక్కు అని, కేంద్ర ప్రభుత్వం రెగ్యులర్గా తమ ఉద్యోగులకు డిఏలు ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వం డి ఏ ప్రకటించగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డులు పనిచేయక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఉద్యోగుల భాగస్వామ్యంతో ఎంప్లాయిస్ హెల్త్ స్కీములు పకడ్బందీగా అమలు చేయాలని, శ్రీశ్రీది స్పాట్ వాల్యూయేషన్ రేట్లు పెంచాలని, ఈ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జయ స్వామి, జిల్లా కార్యదర్శి బి పూర్ణచందర్ ,ఎం వెంకటేశ్వర్లు, పి సురేష్ బాబు, మండల బాధ్యులు పి మల్లికార్జున్, డి రమేష్ ఎం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## నేడు సొసైటీ బ్యాంకులో సర్వ సభ్య సమావేశం

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండల కేంద్రంలో ది విశాల సహకార సంఘం లో సంఘం అధ్యక్షులు పాలకవర్గం. రైతుల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఉంటుందని అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ మీడియా ద్వారా సంఘ సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా సీఈవో తిరుపతి మాట్లాడుతూ ప్రతి ఒక్క సభ్యుడు రైతు ఉదయం పదకొండు గంటల ప్రాంతంలో నేడు అనగా మంగళవారం రోజున ప్రతి ఒక్క సభ్యుడు హాజరై సమావేశంలో మాట్లాడుతున్న విషయాలపై తెలుసుకోవాలని అన్నారు రైతులు సకాలంలో హాజరుకావాలని వారు ఈ సంధర్బంగా తెలిపారు.

## సీపీని మర్యాదపూర్వకంగా కలసిన ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*



వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన సన్ ప్రీత్ సింగ్ ను పబ్లిక్ ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ సంతోషినితో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ నేరానికి పాల్పడిన నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు. సిపిని కలసిన వారిలో అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు రవి కిరణ్, బృంద, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పావని, దుర్గ బాయి వున్నారు.

## ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కారించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

**ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కార నిమితం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్....16, హెల్త్ !! సానిటేషన్ 15, ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ)...20, టౌన్ ప్లానింగ్...45, మంచినీటి సరఫరా.......07 మొత్తం 103 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, బయలజిస్ట్ మాధవ రెడ్డి , సెక్రటరీ అలివేలు, హెచ్ ఓ రమేష్ ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ప్రజావాణి అర్జీలను సత్వరం పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :* ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు.ఈ సందర్భంగా 66అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధితశాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై



అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మండలాల స్థాయిలో ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సరైన విధంగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.ఈ ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతంచేసి, ఈ నెల 31లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే తాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికాబద్ధంగా వేసవి కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఎంపిక చేసిన 12గ్రామాల్లో మార్కింగ్‌ను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత ఆయాశాఖల అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలకు చట్టాలపై అవగాహన

**- సబ్‌జైలును ఆకస్మిక తనిఖీ**

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

*జనగామటౌన్, మార్చి 24 ప్రభాతవార్త :*



బెయిల్ గ్రాంట్ అయ్యి విడుదల కానీ ప్రతీ ఒక్కరిని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ దృష్టికి తీసుకరావాలని జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ జనగామ జిల్లాకేంద్రంలోని సబ్‌జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఖైదీలకు జైలులోని వసతులు ఎలా ఉన్నాయి, భోజనం ఎలా ఉంది, వారికి ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా, వైద్యులు సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్నారా లేదా, అలాగే జైలు సిబ్బంది వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని సబ్‌జైలులోని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరికి న్యాయవాది ఉన్నారా... ములకత్‌లు ఉన్నాయా.. ఏమైనా ఫిర్యాదులు ఉంటే చెప్పాలని తెలిపారు. కాగా, ఖైదీలకోసమే ఫిర్యాదుల బాక్స్ ఉందని వారి సమస్యలు ఏమైనా ఉంటే లెటర్లను వేయాలని సూచించారు. అదేవిధంగా బెయిల్ వచ్చి విడుదల కానీ వారు ఎవరైనా జైలులో ఉన్నారా అని ఆరాతీశారు. వారి ఆర్థిక స్థోమత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సబ్‌జైల్ సూపరింటెండెంట్‌కు బెయిల్ గ్రాంట్ అయ్యి విడుదల కానీ ప్రతీ ఒక్కరిని కూడా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ దృష్టికి తీసుకరావాలని తెలుపడంతోపాటు ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ కృష్ణకాంత్, జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలన సామాజిక బాధ్యత

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామటౌన్, మార్చి 24 ప్రభాతవార్త :* క్షయ నిర్మూలన ఒక సామాజిక బాధ్యతగా ప్రతీ ఒక్కరు తీసుకోవాలని, అలా ప్రతీ ఒక్కరు కృషి చేస్తేనే క్షయ నిర్మూలన అనుకున్న లక్ష్యం మేరకు సిద్దిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి మొదలైన ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా డీఎం అండ్ హెచ్‌వో మల్లిఖార్జున్ రావు "యస్! వి కెన్ ఎండ్ టీబీ: కమిట్, ఇన్వెస్ట్, డెలివర్" అనే థీమ్ చదివి బస్టాండ్ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నినాదాలతో ర్యాలీని కొనసాగించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ క్షయ అనేది టీబీ రోగి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే జబ్బు కాబట్టి క్షయ




కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బంది అందరూ క్షయపై అవగాహన ప్రజలకు కల్పించాలని, క్షయ నిర్మూలన ఒక సామాజిక బాధ్యతగా ప్రతీఒక్కరు తీసుకోవాలని, అలాప్రతి ఒక్కరు కృషి చేస్తేనే క్షయ నిర్మూలన అనుకున్న లక్ష్యం మేరకు సిద్దిస్తుందని సూచించారు. డీఎం అండ్ హెచ్ఓమల్లిఖార్జున్‌రావు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు, 1051 కేసులు నమోదు కావడం జరిగిందని, నిర్దేశిత లక్ష్యం 96శాతం చేరుకోవడం జరిగిందని సూచించారు. క్షయ రహిత గ్రామ పంచాయతి కార్యక్రమములో భాగంగా జిల్లాలో గుర్తించిన 9గ్రామ పంచాయితీల్లో తమ్మడపల్లి, కన్నెబోయిన గూడెం, చీటూర్, రాంభోజి గూడెం, పాకాల, తిరుమలగిరి, అక్కపల్లి గూడెం, జిట్టేగూడెం, వెంకటేశ్వరపల్లి గ్రామాల్లో ఉధృతంగా కార్యక్రమాలు నిర్వహించి క్షయ రహిత గ్రామాలుగా గుర్తించే కార్యక్రమం మొదలు కావడం జరిగిందన్నారు.కార్యక్రమ అనంతరం క్షయ నిర్మూలన కొరకు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, టిబి చాంపియన్‌కు, ఆశా కార్యకర్తకు ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో వైద్యులు, సిబ్బందితోపాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి హుండీ లెక్కింపు

**- రూ.3.39లక్షల ఆదాయం**

*చిల్పూర్, మార్చి 24 ప్రభాతవార్త :* చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిశీలకులు, భువనగిరి డివిజన్ అధికారి ఎం.వెంకటలక్ష్మీ, జూనియర్ అసిస్టెంట్ కె.మోహన్, ఇండియన్ బ్యాంక్ మల్కాపూర్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జనవరి 31నుంచి నేటి వరకు(యాభైమూడురోజులకు) వెందిన హుండీలను సోమ వారం లెక్కించగా రూ.3,39,493ఆదాయం రాగా, రెండు గ్రాముల బంగారు తిరునామాను లాకెట్, యాభై గ్రాముల మిశ్రమ వెండి, ఒక అమెరికా డాలరు, 5సెంట్స్ యుకె. రెండుపౌండ్స్, ఉగాండా 100 షిల్లింగ్స్ హుండీలో లభ్యమైనట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు గోళి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగొని రమేష్, తాళ్లపల్లి బిక్షపతి, నారాయణ రెడ్డి, రాజయ్య, భూక్యా శ్రీను, ఏ అశోక్ పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిపోటీల్లో ఎస్ఆర్ ట్యూషన్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

*జనగామ టౌన్, మార్చి 24 ప్రభాతవార్త :* రాష్ట్రస్థాయి చేతిరాత పోటీలలో జనగామ పట్టణంలోని ఎస్ఆర్ ట్యూషన్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ సాధించి స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడినడ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డులు, సర్టిఫికెట్స్‌ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ అక్షర హ్యాండ్రైటింగ్ అకాడమీ ఎండి. మేరాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల కు సంబంధించి జరిగిన రాష్ట్ర స్థాయి చేతి రాత పోటీలలో సుమారు 12వేలమంది విద్యార్థులు పోటీ పరీక్షల రాయగా, అందులో జనగామలోని ఎస్ఆర్ ట్యూషన్ అకాడమీ విద్యార్థులకు ఒకటి స్టేట్ బెస్ట్ పర్ఫెక్ట్ హ్యాండ్రైటింగ్ అవార్డ్ తోపాటు స్పార్క్ అవార్డ్ దక్కించుకున్నారు. అలాగే పదిమంది విద్యార్థులకు స్టేట్‌విన్ అవార్డ్ సర్టిఫికెట్స్ ను పొందారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికెట్లు బహుకరించారు. అనంతర ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతిరాత చదువులో మన రాత మారుస్తుందని, పరీక్ష సమయంలో చేతిరాత బాగా ఉంటే మంచి మార్కులు పొంది ర్యాంకులు సాధించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వారు తన చిన్నతనంలో, వారి తండ్రిచేతి రాత కొరకు ఒకపుస్తకం ఇచ్చి రప్పించే వారు అని గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను వదులుకోవద్దు అని, ముఖ్యంగా ఇటువంటి పోటీలు నిర్వహించిన అక్షర హ్యాండ్రైటింగ్ ఫౌండర్ మేరాజ్‌ను అభినందించారు. జనగామ జిల్లా కేంద్రంలో విద్యార్థులకు బేసిక్ లెర్నింగ్‌తో పాటు వారికి మంచి చేతిరాత కొరకు వారికి క్లాసులు నిర్వహించి, వారిని పోటీ పరీక్షలకు తయారు చేసి, రాష్ట్రస్థాయి అవార్డులు సాధించే విధంగా కష్టపడ్డ ఎస్ఆర్ ట్యూషన్ అకాడమీ నిర్వాహకులు అన్వర్, అనిత, ప్రశాంత్ లను అభినందించారు. అదేవిధంగా అవార్డులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చేతిరాత లో రాష్ట్రస్థాయి అవార్డులు సాధించిన విద్యార్థులు సాన్విక, శ్రీవేద, మిథున, అవంతిక, రిషిద్రి, వరుణ్‌నాయక్, ఈశ్వర్‌సాయి, అనన్య, సాహిత్య, శరణ్య, జైవీర్, శరణ్ అవార్డులు, సర్టిఫికెట్లు పొందారు.

# రైతుల ఆర్థిక పరిపుష్టి కోసమే ఎఫ్‌పీవోల ఏర్పాటు

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే**

**పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త*

రైతు ఆర్థిక పరిపుష్టి చెందాలని గొప్ప సంకల్పంతో ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేయడం జరిగిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక ఎఫ్‌పీవోలు ఏర్పాటు చేసి జిల్లాల ప్రత్యేక గుర్తింపు తెచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 25, 26, 27 తేదిలలో జరిగే ఎఫ్‌పీవోల మేళ సందర్భంగా రైతులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ మా పాలనలో ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేస్తున్నప్పుడు చాలా మంది వ్యంగంగా మాట్లాడారు. కానీ రైతులు ఐక్యత చాటి సంఘాలను నిలబెట్టి రాష్ట్రంలోనే అత్యధికంగా ఈ ఘనత నర్సంపేటకు దక్కిందన్నారు. కేంద్రం ప్రత్యేక ఎఫ్‌పీవో మేళ నిర్వహించానే ఒక అవకాశం ఇచ్చినప్పుడు 30 శాతం ఎఫ్‌పీవోలో ప్రస్తుత వరంగల్ జిల్లాలోనే ఉండటం విశేషం, నర్సంపేట నియోజకవర్గంలో 90 శాతం ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మధ్య ప్రభుత్వం వాటిని నిర్వీర్య పరచడం వల్ల ప్రభుత్వం సహకారం లేకపోవడంతో కొన్ని సంఘాలు స్థిరత్వం పొందలేకపోయాయన్నారు. ఐనప్పటికి వరంగల్ జిల్లాలో 57 ఎఫ్‌పీవోలలో 18500 మంది రైతులు ఐక్యత కలిగి క్రియాశీలకంగా పనిచేస్తున్నారని, రైతులు ఆర్థిక పరిపుష్టి కలగాలంటే చిన్న కమతాల వల్ల తక్కువ పెట్టుబడి ఎక్కువ దిగుబడి వ్యవసాయ యాంత్రీకరణ వల్ల వచ్చిందని, సన్న, చిన్నకారు రైతులే తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ ఉన్నారని దాని వల్ల 20 గుంటల నుండి 2 ఎకరాల లోపు రైతులే ఎక్కువ వీటి కోసం యంత్రాలు తీసుకురావడానికి ఖర్చు పెరుగుతుందని ఇందుకు సంబంధించి ఖర్చులను తగ్గించడం కోసమే ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేయడం, సకాలంలో దిగుబడిని సాధించడం ప్రధాన ఉద్దేశ్యం అంతేకాకుండా శిక్షణ శాస్త్రవేత్తల ద్వారా సూచనలు తీసుకోవడం మెలకువలు నేర్చుకోవడం, పంటలకు వచ్చే తెగుళ్లపై శాస్త్రవేత్తల సహకారం తీసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. ఎలాంటి గ్యారంటీ లేకుండా నాబార్డ్ లాంటి బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకోవడానికి అవకాశం ఉంది. పండించిన పంటలను మార్కెటింగఖ్ చేసుకోవడం ద్వారా కూడా ఈ ఎఫ్‌పీవోలు తోడ్పాటునందిస్తాయని, తక్కువ ధరకు పంటలను అమ్ముకోకుండా పంట ఉత్పత్తిని రెండు రెట్ల ఆదాయం పొందేందుకు నిల్వ సామార్థ్యాన్ని ఎఫ్‌పీవోల ద్వారా ఏర్పాటు చేసుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. రైతులు, సంఘటితమైన ఎఫ్‌పీవోలు వాల్యూ



ఆడెడ్ సర్వీసుల కోసం రుణాలు పొంది. రైతులే వ్యవసాయ అవసరాలకు సంబంధించిన వాటిచే ఉత్పత్తి చేసి అగ్రి ఇండస్ట్రీలు నెలకొల్పుకోవడం ద్వారా ఉప్పత్తి చేసిన వాటిని ఎగుమతులు చేసుకొని ఆర్థికంగా పరిపుష్టి సాధించే అవకాశం ఉంది. ఈ దేశంలో ఎఫ్‌పీవోలు ఎలాంటి షరతులు లేకుండా తమ ఉత్పత్తులను అమ్ముకునేలా ట్రాన్స్‌పోర్టు చేసుకునే చట్టాలు ఉన్నాయి. ఎలాంటి టాక్స్ కట్టాల్సిన అవసరం లేకుండా దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వెసులుబాటు ఉంది. విత్తనాల తయారీ, సేంద్రీయ ఎరువుల తయారితో పాటు ఇతర ఉత్తత్లుఉ చేసే విధంగా నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అవకాశం కల్పించాం. ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్ విత్తనాల తయారీ దాన్యం కొనుగోలు కేంద్రాలు సైతం ఎఫ్‌పీవోలకు ఇవ్వడం జరిగింది. వాళ్ల పండించిన పంటను వాళ్లే కొనుగోలు చేసే అంశం కీలకమైందన్నారు. ఎఫ్‌పీవోలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటం వల్ల కొన్ని ఎఫ్‌పీవోలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. రైతు బలంగా ఉండేనే ఈ దేశం రాష్ట్రం బలంగా ఉంటుందన్నారు. 25, 26, 27 తేదిలలో జరిగే ఎఫ్‌పీవో మేళా సందర్భంగా రైతులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.




## కిరణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

*నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన సాక్షి చానల్ రిపోర్టర్ ముత్తోజు కిరణ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో మాట్లాడుతూ నర్సంపేటకు చెందిన ఒక మహిళను గత 13 సంవత్సరాల నుండి ప్రేమ అనే పేరుతో నర్సంపేటకు చెందిన సాక్షి ఛానల్ విలేఖరి ముసుగులో ముత్తోజు కిరణ్ ప్రేమిస్తున్న అని పెళ్లి చేసుకుంటానని గత 13 సంవత్సరాల నుండి సహజీవనం చేస్తూ నర్సంపేట చెందిన ఒక మహిళను మాయమాటలు చెప్పి బ్లాక్ మెయిల్ చేస్తూ సాక్షి ఛానల్ విలేకరినని బెదిరిస్తూ విలేకరి ముసుగులో మహిళను శారీరకంగా సంబంధం పెట్టుకోవడం గాక ఆ మహిళ దగ్గర పది లక్షల రూపాయల భూమి కొనిస్తానని తీసుకొని బ్లాక్ మెయిల్ చేస్తున్న సాక్షి ఛానల్ విలేఖరి ముత్తోజు కిరణ్‌పై గత 13 రోజుల క్రితం నర్సంపేట పోలీస్‌స్టేషన్లో ఎఫ్ఐఆర్ అయినా నేటికి అతనిని అరెస్టు చేయకుండా రిమాండ్ చేయకుండా రాజకీయ పలుకుబడి చట్టాన్ని మోసం చేస్తున్న వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వరంగల్ జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షుడిగా గోనెల రవీందర్‌ముదిరాజ్ ప్రమాణస్వీకారం

**-గజమాలతో సత్కరించి,**

**పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించిన మెపా**

*నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన గోనెల రవీందర్ ముదిరాజ్ ఇటీవల కాలంలో జరిగిన రైస్‌మిల్లర్ ఎన్నికల్లో వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ ప్రమాణ స్వీకారం వరంగల్ హంటర్‌రోడ్డులోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అద్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ నేతృత్వంలో నర్సంపేట డివిజన్ మెపా అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన గోనెల రవీందర్ ముదిరాజ్‌ను గజమాలతో ఘనంగా సత్కరించి, కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం మెపా వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డలు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్నారని అలాంటి వారికి మెపా ఎల్లవేళలా అండదండగా ఉంటుందని ఉన్నత పదవిని స్వీకరించిన గోనెల రవీందర్‌ను యావత్ ముదిరాజ్ వ్యాపారవేత్తలు ఆదర్శంగా తీసుకోవాలని, రవీందర్, ముదిరాజ్ గతంలో ప్రజారాజ్యం పార్టీ నుండి నర్సంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారని గుర్తు చేస్తూ సేవా భావం గల రవీందర్ భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు రావాలని మెపా కోరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ మెపా అధ్యక్షులు పెండ్యాల యాదగిరి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, కూతురు రాజు, బరిగెల భాస్కర్ తదితరులు ఉన్నారు.



## కులం, ఆదాయ, నివాస సర్టిఫికెట్లు త్వరితగతిన అందించాలి

*నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల కోసం నిరుద్యోగ యువతీ, యువకులకు, కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ కోసం మీ సేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్లు త్వరతగా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాంబరాజు, శ్రీకాంత్, రజినీకాంత్, వెంకటేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రవణ్‌శాస్త్రికి ఉగాధి పురాస్కారం

*నెక్కొండ, మార్చి 24, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, జ్యోతిష వాస్తు పండితులు శ్రవణ్‌శాస్త్రి బూరుగపల్లికి ఉగాధి పురస్కారం ప్రధానం చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు, జ్యోతిష పండితులతో విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం జరిగిన జ్యోతిష సమ్మేళనంలో శ్రవన్‌శాస్త్రిని సత్కరించారు. లబ్ధిప్రతిష్టులైన జ్యోతిష వాస్తు పండితులు బహుజ్యోతిష గ్రంథ రచయితలు డా.పుచ్చా శ్రీనివాసరావు లక్కావజ్జుల విజయ సుబ్రహ్మణ్య సిద్దాంతి, ఆదిపూడి శివ, సాయిరాం, విశ్వజ్యోతి,జ్యోతిష గ్రంథ రచియతతలు డా.పుచ్చా శ్రీనివాసరావు, లక్కా వజ్జుల విజయ, సుబ్రహ్మణ్య సిద్దాంతి, ఆదిపూడి శివ, సాయిరాం, విశ్వజ్యోతి, జ్యోతిష విజ్ఞాన సంస్థ చైర్మన్ ద్యాగం విశ్వనాథం, ప్రముఖ న్యూమరాలజిస్టు శ్రీకాంత్‌శర్మలత సమక్షంలో జ్యోతిర్మిత్ర అవార్డును, ఉగాధి పురస్కారం అందించి శాలువా కప్పి సన్మానించి అభినందించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

*నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(అటానమస్)లో తెలుగు, గణిత, అర్ధశాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ సహకారంతో అధ్యాపకులు ఎస్.రజిత డా.డి.సంధ్య, ఆర్ రుద్రాణి ఆధ్వర్యంలో విద్యార్థులను క్షేత్ర పర్యటన కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఇందులో భాగంగా పాకాల బయోడైవర్సిటీ పార్కును 1213 ఏడీలో కాకతీయుల చేత నిర్మించబడిన ఒక్క మానవ నిర్మిత సరస్సు పాకాల చెరువును, కాకతీయ శిలా శాసనంలను సందర్శించి శీతాకోక చిలుకల వనం, ఒక ప్రత్యేకమైన నాగలి, వివిధ వన్య ప్రాణులతో పాటు మొసలి సంరక్షణ కేంద్రాల గుర్తించి ప్రత్యేకంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు, నిజాం, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని కేశవపురం గ్రామానికి చెందిన బొంతల సాయికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తండ్రి రవిని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్‌లు వైనాల మురళి, మోడెం విద్యాసాగర్, నాయకులు బాలకృష్ణ, మల్లేష్, అంబిరి రమేష్, మోహన్‌రావు, దండు రాజు తదితరులు పాల్గొన్నారు.



# కోటి గోటి తలంబ్రాల సమర్పణ

## వందలాది మంది భక్తుల హాజరు

## 3 క్వింటాళ్ల తలంబ్రాలు అందజేత

భూపాలపల్లి టౌన్, మార్చి 24, ప్రభాతవార్తా

మదాసు భక్తి మండలి శ్రీరామదాసు తిరుపతమ్మ తిరుపతి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అత్యంత భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించిన వరి పంట ఒలిపించి తయారు చేసే తలంబ్రాలు సోమవారం భద్రాచలంలో కోటి గోటి తలంబ్రాల ఒలిచిన బియ్యం రామదాసు భక్తి మండలి రామదాసు తిరుపతమ్మ తిరుపతి ఆధ్వర్యంలో భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు సమక్షంలో అందజేశారు. గత రెండు నెలలుగా దక్షి ణ భారతదేశం నలుమూలల నుండి అత్యంత భక్తిశ్రద్ధలతో అశేష భక్త జనం గోటితో ఒలిచి తయారుచేసిన సుమారు మూడు క్వింటాళ్ల తలంబ్రాలను శ్రీరామనవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ చంద్రుల కళ్యాణార్థమై సాక్షాత్తు ఆ స్వామి వారి సన్నిధిలో ఆలయ అర్చకుల మంత్రోచ్ఛారణల నడుమ భక్తుల ఆటపాటలు కోలాటాలతో పాదయాత్రగా వచ్చి ఆలయ ఈవో మరియు ఏఈఓ కు అందించడం జరిగినది. రామదాసు భక్తి మండలి తరఫున భక్తులు సమర్పించిన చీర సారే వివిధ రకాల పిండి



వంటలు, పండ్లు, ఫలహారాలు, ముత్యాలు మొదలగు అపురూప కానుకలను ఆలయంలో అందించారు. అలాగే అన్నదానం కొరకు రామదాసు భక్తి మండలి ద్వారా సేకరించిన సుమారు ఐదు క్వింటాళ్ల బియ్యం తానేశ భవనంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఈవో సాయిబాబా మాట్లాడుతూ ఆనాడు ఆ రామచంద్రుని గుడి నిర్మాణం కొరకు భక్త రామదాసు ఈనాడు రామయ్య కళ్యాణం కొరకు రామదాసు తిరుపతమ్మ తిరుపతి పుణ్య దంపతుల విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. రామదాసు వారసులు శ్రీనివాసరావు మాట్లాడుతూ రాముని సేవలో తరించే భాగ్యం మా కంచర్ల వంశానికి దక్కిందని ఇప్పుడు అంతటి మహాభాగ్యం రామదాసు కుటుంబానికి, రామదాసు భక్తి మండలి వారికి కోటి కోటి తలంబ్రాలు సమూహానికి లభించిందని తెలిపారు. పలువురు భక్తులు మాట్లాడుతూ రామనామం విశ్వవ్యాప్తమైందని, ఈ కార్యక్రమం కూడా విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక, తమిళనాడు మొదలగు రాష్ట్రాల నుండి అశేష భక్తజన వాహిని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రామదాసు తిరుపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం తమ జన్మజన్మల భాగ్యమని పూర్వజన్మలో ఎంతో సుకృతం చేసుకుంటే తప్ప ఇలాంటి మహా యజ్ఞం చేసే అవకాశం అందరికీ రాదని అన్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమంలో నాతో పాటు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో నాకు సహకరించిన భక్తమండలి సభ్యులకు కోటిగోటి తలంబ్రాల సమూహం తరపున వడ్లు ఓలిచిన ఒలిపించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహకరిస్తున్న భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు పుణ్య దంపతులకు, భద్రాచల సీతారామచంద్రస్వామి ఆలయ ఈవో , ఏఈవో, అర్చకులు మరియు ఇతర సిబ్బంది కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని రామదాసు తిరుపతమ్మ తిరుపతి అన్నారు.




# ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 21 మంది ఆర్జీ దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు.

# భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని అమలు చేయాలి

భూపాలపల్లి టౌన్, మార్చి 24, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా కేంద్రంలో సర్వేనెంబర్ 280లో పేదలు వేసుకున్న ఇండ్లకు ఇందిరమ్మ పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి.రాజ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ దాదాపు మూడు సంవత్సరాలుగా ఇండ్లు లేని నిరుపేదలు భగత్ సింగ్ కాలనీలో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకం కింద అందరికీ ఐదు లక్షల రూపాయలు ఇచ్చి సహాయపడాలని కోరారు. అసెంబ్లీలో సైతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గుడిసెవాసుల కోసం ప్రస్తావించారని తెలిపారు. భగత్ సింగ్ కాలనీ వాసులకు ఇంటి నెంబర్ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా రాజీవ్ యువ కిరణాలకు గడువు తేదీ ప్రకటించడం వ చాలామంది నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కొత్త రేషన్ కార్డును మంజూరు చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు కొత్త పింఛన్లు కూడా అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. వెంటనే ఆరు గ్యారంటీ హామీలను త్వరగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరిమి రాజ్ కుమార్ కోరారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, గురిజలా సుధాకర్ రెడ్డి, నేరెళ్ల జోసెఫ్, యాకుబ్ పాషా, బౌత్ కమలాకర్, ముద్దమల్ల రామకృష్ణ, కరుణాకర్, మహేష్ పాల్గొన్నారు.

# కోటగుళ్ల ను సందర్శించిన ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం

గణపురం మార్చి 24 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను ఇటలీకి చెందిన రాబర్టో ,మేఘా ఆధ్వర్యంలో ఇటలీ ఆర్కిటెక్చర్ బృందం సోమవారం సందర్శించారు. మొదట ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రభిషేకం అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇటలీ బృందం ఆలయ శిల్ప సంపదను తమ కెమెరాల్లో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. హైదరాబాదులో నూతనంగా నిర్మించనున్న ఒక మండపానికి నమూనా కోసం కోటగుళ్ళని సందర్శించినట్లు ఇటలీ బృందం తెలిపారు.

# గోర్లవేడు సంత వేలంపాట వాయిదా


భూపాలపల్లి రూరల్, మార్చి 24, ప్రభాతవార్త:

భూపాలపల్లి మండలం గొర్లవేడు గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 24న జరగవలసిన వారాంతపు సంత కూరగాయల మార్కెట్ బహిరంగ వేలము ఒక్క డీడీ వచ్చినందున వేలంపాటను రద్దు చేస్తూ ఈనెల 26 రోజున తిరిగి మళ్లీ వేలను నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి కోటి తెలిపారు. ఇట్టి వేలంపాట డివిజనల్ పంచాయతీ అధికారి మండల పరిషత్ పంచాయతీ అధికారి పంచాయతీ కార్యదర్శి గారి పర్యవేక్షణలో జరుగును. ఇట్టివేలము గ్రామ స్పెషల్ ఆఫీసర్ గారి అధ్యక్షతన జరుగును. ఆసక్తి గలవారు పంచాయతీ కార్యదర్శి గొర్లవీడు గారి పేరున 35 వేల రూపాయల డిడి తీసి 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇచ్చి రసీదు పొందగలరు. డిడి తీసిన వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనూటకు అర్హులు. ఇట్టి వేలంలో పాల్గొనేవారు గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎలాంటి బకాయి ఉండకూడదని పంచాయతీ కార్యదర్శి కోటి తెలిపారు.

# శివాలయ పునరుద్ధరణ పనులకు వెల్లి వెత్తు తున్న విరాళాలు

## రూ 1.50 లక్షల చెక్కును అందించిన కసిరెడ్డి సోదరులు

చిట్యాల, మార్చి 24 ప్రభాతవార్త :



మండలంలోని నవాబుపేట గ్రామంలో ఉన్న శివాలయ పునరుద్ధరణ పనులకు గ్రామస్తులు శ్రీకారం చుట్టారు. మాజీ సర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించి , వేగవంతం చేశారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, అతని సోదరుడు కృష్ణారెడ్డి లు వారి తండ్రి కీర్తిశేషులు పురుషోత్తం రెడ్డి స్మారకార్థం రూ 1.50 లక్షల చెక్కును విరాళంగా అందించి తమ భక్తి పారవశ్యన్నీ చాటకుంటారు. కార్యక్రమంలో శివాలయం అర్చకుడు రఘునందన్, గ్రామస్తులు సర్వ శరత్ కుమార్, అనగాని రాజయ్య, మండల రాఘవరెడ్డి, చెక్క నరసయ్య, కొక్కుల సారంగం దాతలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణిలో ప్రజలు చేసిన దరఖాస్తులపై తక్షణ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండల, జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి 42 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చే సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై నివేదిక అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల భద్రతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఈవీఎం గోదాంను పరిశీలించారు. ఈవీఎంల భద్రతపై నిరంతర పటిష్ట పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా ఈవీఎంలను పరిశీలించారు. భద్రతా చర్యలను పరిశీలించి,సిసి కెమెరాలను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు**

**-రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సర్వయ్య**

మహబూబాబాద్ బ్యూరో,మార్చి24,ప్రభాతవార్త:

ఐపిఎల్ సీజన్ ప్రారంభమైనందన క్రికెట్ బెట్టింగ్‌లతో తమ నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సర్వయ్య అన్నారు. సోమవారం వారి కార్యాలయంలో మాట్లాడుతూ అత్యాశకు పోయి అప్పులపాలు కావొద్దని సూచించారు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడి తమ కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దన్నారు. బెట్టింగ్‌లకు పాల్పడి ఆర్థికంగా నష్టపోయి అనేకమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి పరిస్థితి జిల్లా ప్రజలు తెచ్చుకోవద్దని సూచించారు. ఐపిఎల్ ప్రారంభమైనందున పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడడం



చట్టరిత్యా నేరమని ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బెట్టింగ్‌లకు పాల్పడుతున్న సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. యువత చెడుమార్గాలను వదిలి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అదిరోహించి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుక రావాలని సూచించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

మరిపెడ,మార్చి24,ప్రభాతవార్త:



పేద, బడుగు బలహీన వర్గాలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని మరిపెడ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని పదవ వార్డు మాకుల తండాలో లావుడ్య కళ్యాణికి రూ.20వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరు సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి పేదవానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్సర్, రవి, చిన్న, అమృనాయక్, ప్రమోద్, విరోజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,మార్చి24,ప్రభాతవార్త:



మండలంలోని తానంచర్ల గ్రామంలో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ చిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి జిల్లా కోఆర్డినేటర్ ఐనాల పరుశురాములు కోరారు. సోమవారం మండలంలోని తానంచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 బుధవారం రోజున ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని, అవసరం ఉన్న వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. శిభిరానికి వచ్చే వారు ఆధార్ జీరాక్స్, ఫోన్‌నెంబర్, వివిధ జబ్బులకు రెగ్యులర్‌గా వాడే మందులు వెంట తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మండల కోఆర్డినేటర్ జినక సువార్త, తప్పెట్ల సతీష్, జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహాముత్తారం, మార్చి 24, ప్రభాతవార్త

మహాముత్తారం ఉపకేంద్రం పరిధిలోని విద్యుత్ ఫీడర్లలో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ మహాముత్తారం ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ముందు ఉన్న వేసవికాలంలో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి చేస్తున్న ఈ పనుల కొరకు విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరుతున్నట్లు ప్రకటించారు.

## క్షయ వ్యాధిని ముందే గుర్తిస్తే చికిత్స సులభం

**వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష**

గణపురం మార్చి 24 ప్రభాతవార్త




వ్యాధిని ముందే గుర్తిస్తే చికిత్స సులభమనిక్షయ వ్యాధి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత గా భావించాలని గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనుష అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం గణపురం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిరక్ష ్యంల్ల చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్లట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారువ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నామని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందనే అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాని అనూష తెలిపారు. ర్యాలీ అనంతరం పాఠశాల విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్మద, డాక్టర్ సాయి సుచరిత, ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం తేవడం హర్షనీయం

**రెవెన్యూ వ్యవస్థకు జీవం పోయడం సంతోషకరం..**

భూపాలపల్లి రూరల్, మార్చి 24, ప్రభాతవార్త:

గత ప్రభుత్వం 2020 లో గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేసినప్పటి నుండి రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యంగా రైతులు నానా అవస్థలు పడుతున్నటువంటి క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కొత్తగా ఏర్పాటు అయిన ప్రజా ప్రభుత్వం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కొత్త భూ భారతి చట్టం అమల్లోకి తీసుకురావడం ఎంతో హర్షనీయం. అదేవిధంగా రాష్ట్రంలో కొత్తగా భూ భారతి చట్టం తీసుకురావడానికి మరియు గ్రామస్థాయిలో తిరిగి రెవెన్యూ వ్యవస్థను పునర్నిర్మించడానికి గ్రామ పాలన అధికారుల పేరుతో గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థకు జీవం పోయడానికి బివీ 41 తీసుకురావడానికి ముఖ్యులైనటువంటి నాయకుడు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ లచ్చి రెడ్డి గారికి మరియు రాష్ట్ర నాయకులందరికీ మా రెవెన్యూ శాఖ పక్షాన అదేవిధంగా ప్రజలందరి పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో ప్రజలకు సులభంగా వేగంగా సేవలు అందిస్తామని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి ఆర్ ఎస్ ఎ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమామ్ బాబా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ అజారుద్దీన్, టి జి ఆర్ ఎస్ ఎ మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి అంజలి, టి జి ఆర్ ఎస్ ఏ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రామస్వామి, టీవిఆర్ఓ డబ్ల్యూ ఏ అధ్యక్షులు శ్రీ ఇనిగాల కృష్ణమూర్తి, వీఆర్వో లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



## చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్వోవాటర్‌ప్లాంట్ వితరణ

బయ్యారం,మార్చి24,ప్రభాతవార్త:




బయ్యారం మండలానికి చెందిన చేతన ఫౌండేషన్ ప్రసిడెంట్ వెనిగల్ల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యామద్ధతు కార్యక్రమంలో భాగంగా రిక్క బజార్ ప్రభుత్వ పాఠశాలకు ఆర్ ఓ వాటర్ ప్లాంట్, వివిధ ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ టీవీలు, ప్రింటర్లు, మైక్‌సెట్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ఇలాంటి సహాయం అందించడాన్ని పాఠశాల ప్రధానోపాద్యాయులు ప్రశంసించారు. విద్యార్థుల మౌలిక అవసరాలను తీర్చడంలో, ఆధునిక సాంకేతికతను పరిచయడం చేయడంలో ఈ విరాళాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. చేతన ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యారంగానికి మద్ధతుగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు దొడ్డ సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, మాదినేని నరసింహరావు, దొడ్డపనేని కృష్ణారావు, షేక్ రషీద్, ఉమాదేవి, శేఖర్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాది నివారణే ప్రభుత్వ లక్ష్యం

**-డాక్టర్ గుగులోతు రవి**

మరిపెడ,మార్చి24,ప్రభాతవార్త:



క్షయవ్యాది నివారణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మరిపెడ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలో క్షయవ్యాది నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించి సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ క్షయవ్యాది దినోత్సవం అనేది 1982నుండి ప్రతిసంవత్సరం మార్చి 24న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం అన్నారు. ప్రపంచ వ్యాది దినోత్సవం ప్రపంచంలో మరణానికి కారణమయ్యే అంటు వ్యాదుల్లో క్షయవాది ఇప్పటికీ ప్రథమ హంతకునిగా ఉందని గుర్తుచేశారు. క్షయవ్యాది బాక్టీరియన్ ఇన్ఫెక్షన్ అని ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు. క్షయవ్యాది దగ్గు, తుమ్ము, ఉమ్మివేయడం, గాలిద్వారా వ్యాపిస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జనాభాలో నాలుగోవంతు మందికి క్షయవ్యాది సోకినట్లు పరిశోధనల వలన తెలుస్తుందన్నారు. గత దశాబ్ధ కాలంలో మొదటిసారిగా టిబి సంభవం, మరణాలు పెరిగాయని, డబ్లూహెచ్‌వో తన ఇటీవల గ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ నివేదికలో తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వామి, హెల్త్ సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మికుమారి, సిరి, సాయిశ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, తరణి, ఏఎన్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

## పనిముట్ల కోసం మహిళా రై తులు దరఖాస్తులు చేసుకోవాలి

**ఏవో శ్రీనివాస్ రెడ్డి**

చిట్యాల, మార్చి 25 ప్రభాతవార్త :



వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా మండలానికి కేటాయించిన వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికా రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రోటివేటర్లు 2, పవర్ స్ప్రేయర్లు 5, బ్యాటరీ స్ప్రే యర్ లు 4, కల్టివేటర్ 2 మండలానికి మంజూరైనట్లు చెప్పారు. అర్హులైన మహిళా రై తులు తమ పట్టేదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు.

# అమరుడు బోజ్యానాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి

*రఘునాథపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :*

సేవాలాల్ సేన జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆత్మబలిదానం చేసిన మలిదశ ఉద్యమకారుడు లూనావత్ బొజ్జ నాయక్ చిత్రపటానికి బొజ్జ నాయక్ తల్లి మంకితి చేతుల మీదగా, సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ మహేందర్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, రఘునాథపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి దరవత్ రమేష్ నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసి అమరుడైన బొజ్జ్యనాయక్ తన చావుతోనైనా ప్రభుత్వానికి చలనం తీసుకురావాలని తన పైన పెట్రోల్ పోసుకొని శరీరం అగ్నికి ఆహుతి అవుతున్న జై తెలంగాణ నినాదం అంటూ ఆత్మబలిదానం చేసుకున్నారు ఇటువంటి ప్రాణ త్యాగం చేసిన అమరులు ఈ



ప్రాంతం నుండి ఉండడం గర్వించదగిన విషయం అన్నారు. కానీ ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు 13సంవత్సరాల కావస్తున్న అమరుల గౌరవ గుర్తింపుగా కనీసం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలనే ఆలోచన రాలేదని, అమరుల వివక్షతను చూపిస్తూ బొజ్జ నాయక్ త్యాగని గాలికి వదిలేసి నిశ్శబ్దంగా స్థానిక ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా వారి అమరత్వాన్ని స్మరించుటకు ప్రముఖ ప్రదేశాలను గుర్తించి వారి పేరు మీద నామకరణం చేయాలని, నియోజకవర్గం లోని వారి పేరు మీద గ్రంథాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు అంకితం చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం అమరులత్యాగం ఎప్పుడు మరువద్దన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం ప్రజల బతుకు దెరువు కోసం పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట మండల ఉపాధ్యక్షులు బానోత్ సుమన్, రఘునాథ్‌పల్లి మండల ఆర్గనైజ్ సెక్రెటరీ లునావత్ మల్లేష్, గిరిజన మండల నాయకులు మలియానాయక్, యాపలగడ్డ మాజీ సర్పంచ్ సక్రునాయక్, తండా పెద్దమనుషులు బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాది గ్రస్తులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

*దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త*



క్షయ వ్యాది గ్రస్తులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని డా.కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని సోమవారం ప్రపంచ క్షయవ్యాది దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 నాటికి క్షయవ్యాది మహమ్మారిని అంతం చేయాలన్నారు. టీబీ అనేది గాలి ద్వారా వ్యాపించే అంటువ్యాదన్నారు. టీబీ చికిత్స పొందని వారి ద్వారా మరొకరికి వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. సరైన సమయంలో టీబీని గుర్తించడం ద్వారా ప్రమాదం ఉండదన్నారు. ప్రభుత్వం టీబీ వ్యాదికి ఉచిత చికిత్సను అందిస్తుందన్నారు. డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎంలు రజిత, విజయలక్ష్మి, కోమల, సబిత, బుజ్జమ్మ, సునిత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

*బచ్చన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త :*



ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఇంజ ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పోచన్నపేట గ్రామంలో జరుగుతున్నటువంటి ఉపాధి పనిని పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ వేసవికాలంలో కూలీలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా రోజుకు కనీస వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. అదేవిధంగా పని ప్రదేశంలో టెంట్లు మంచినీటి సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. ఎండ వేడిమితో కూలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పనిచేసిన 15రోజుల్లో కూలీలకు వేతనాలు ఇవ్వాలని వెంటనే అధికారులు స్పందించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేనిచో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలను సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# చైతన్య హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని గిర్నిబావి చైతన్య గురుకుల విద్యాలయంలో 1998-99 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 50మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం చేశారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకొని ఆలింగనం చేసుకున్నారు. ముందుగా చదువులు చెప్పిన గురువులను బైరెడ్డి రాజేందర్‌రెడ్డి కొమురయ్య, రవీందర్, శ్రీనివాస్, సలీం, నాగేశ్వర్‌రావు, జీవన్‌రెడ్డి, శ్రీనులను మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం చాపలబండ గ్రామానికి చెందిన స్నేహితురాలు పోలోజు భాగ్యలక్ష్మి కూతురుకు పదివేలు అందించారు. అనంతరం చదువులు నేర్చుకున్న తరగతి గదులకు వెళ్లి తిరిగి గతంలో జరిగిన వాటిని ఒకసారి నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో బండి కిరణ్, రంగు రాజు, పాలకుర్తి మధు, రవీందర్‌రెడి, మధుకర్‌రెడ్డి, మహేష్, అశోక్, రాజు, సురేష్, రవి, శోభ, కళ్యాణి, రజిత, శ్రీమాత, జ్యోతి, వంశీ, దమయంతి, సరిత, నందనాయక్, నాంపెల్లి అనిల్, నీరజన్, శ్రీను, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

*దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీస్త్రీలకు సోమవారం బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. వేసవిలో వడదెబ్బ తగలకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్తు విజయలక్ష్మి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఏఎన్ఎంలు సునిత, సరిత, బుజ్జమ్మ, కోమల, రజిత, విజయలక్ష్మి, ఆశాలు సునిత తదితరులు పాల్గొన్నారు.






# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి జెండా ఎగురవేస్తాం

*నర్సింహులపేట,మార్చి 24, ప్రభాతవార్త*

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బిజేపి జెండా ఎగురవేస్తామని బిజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నెలకూర్తి గోవర్దన్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని జయపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజేపి పాలన కావాలని కోరుకుంటున్నారని,రాబోవు ఎన్నికల్లో పార్టీకోసం నాయకులు,కార్యకర్తలందరం శ్రమించి బిజేపి జెండా ఎగురువేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు.

# ఆటో ప్రమాధానికి గురైన లారీ పట్టివేత : ఎస్సై సురేష్

*నర్సింహులపేట,మార్చి 24, ప్రభాతవార్త*



గత రెండు రోజుల క్రితం పెద్దనాగారం శివారు ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై రొడ్డు ప్రమాధానికి కారణమైన లారిని గుర్తించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదో చేసినట్లు స్దానిక ఎస్సై సురేష్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...గత రెండు రొజుల క్రితం తొర్రూరు నుండి ఖమ్మం వైపు ప్రయాణీస్తున్న కూలీల ఆటొను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలు ప్రయాణీస్తున్న ఒకరు మృతి చెందటంతోపాటు మరో పలువురికి గాయాలైన సంఘటనలో బాగంగా సంబందిత సిసి కెమరాలను పరిశీలించిన ఆదారంగా ప్రమాధానికి గురైన లారీని ఖమ్మం ప్రాంతంలో లారీని పట్టుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లం పట్టివేత,కేసు నమోదు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

*నెల్లికుదురు,మార్చి 24, ప్రభాతవార్త*

విశ్వసనీయ సమాచారం మేరకు బీదర్‌నుండి మహబాద్‌నకు కేంద్రానికి తరలిస్తున్న రూ.2లక్షల 22వేల విలువైన నల్లబెల్లం వాహనం స్వాదీనం చేసుకుని డ్రైవర్‌తోపాటు నిందితునిపై కేసు నమోదు చేసినట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఎస్సై విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....సోమవారం బీదర్‌నుండి మహబాద్‌నకు తరలిస్తున్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులతో రామకృష్ణ క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీలు చేపట్టిన క్రమంలో అటుగా వస్తున్న బొలెరో వాహానంను పట్టుకుని పరిశీలించిగా 40 భస్తాల నల్లబెల్లంతోపాటు 04భస్తాల పటికను స్వాధీనం చేసుకోవడంతోపాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని వివరాలు తెలుసుకోగా బానోతు శంకర్ తండ్రి రత్తిరాం హేమ్లా తండా శివారు హిస్రా తండాగా తెలిపాడని,బీదర్‌లో తక్కువ ధరకు నల్లబెల్లంను కొనుగోలు చేసి ఎక్కువ ధరకు కొరివి మండలం బద్రునాయక్ తండాకు చెందిన మూడ్ జగన్‌కు తీసుకవెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు.పట్టుకున్న ప్రాపర్టీ విలువ రూ.2లక్షల 22వేలు ఉంటుందని వాహానంను స్వాదీనం చేసుకుని పోలీస్‌స్టేషకు తరలించగా,వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# తాళ్లపాయి ఆనకట్టు పరిశీలన

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని మట్టెవాడ శివారులోని తాళ్లపాయి ఆనకట్టు ప్రాంతాన్ని నీటిపారుదలశాఖ ఎస్ఇ నర్సింహారావు తన అధికారుల బృందంతో సోమవారం పరిశీలించారు. ఆనకట్టు లీకేజి కారణంగా వరద నీరు వృధాగా పోతున్న విషయంపై ఈ ప్రాంత రైతులు మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ధృష్టికి తీసుకుపోగా ఆయన ఆదేశాల మేరకు అవసరమైన మర్మతు పనులు చేపట్టేందుకు ఎస్ఇ ఈ ఆనకట్టును పరిశీలించారు. ఈ ప్రాంతంలో వ్యవసాయసాగు చేసుకుంటున్న ఆయకట్టుదారులకు మేలు జరిగే విధంగా ఆనకట్టు విస్తీర్ణాన్ని పెంచాలని పలువురు రైతులు ఈ సందర్భంగా అధికారుల ధృష్టికి తీసుకువెళ్లారు. మట్టెవాడ పరిసర ప్రాంత రైతులు అధికంగా వర్షాధారిత వ్యవసాయం మీదనే ఆధారపడి సేద్యం చేస్తున్నారని, గ్రామ శివారులో రెండు పెద్ద వాగులు ప్రవహిస్తున్నా ఆ నీటిని సాగుకు వినియోగించుకునే పరిస్థితి లేదని చెప్పారు. మట్టెవాడ శివారు నుండి ప్రవహించే నేలవంచ వాగుపై తాళ్లపాయి ప్రాంతంలో గతంలో నిర్మించిన



చిన్న కట్టు వల్ల కంబాలపల్లి చెరువుకే సాగునీరు వెళుతుంది తప్ప ఈ ప్రాంత రైతులకు ఎలాంటి లబ్ధి చేకూరడం లేదని అన్నారు. తాళ్లపాయి ప్రాంతంలో సాగు చేసే సుమారు 2వేల ఎకరాలకు చెందిన రైతులకు సాగునీరందాలంటే వాగుపై ఉన్న చిన్న కట్టు స్థానంలో పెద్ద చెక్‌డ్యాం నిర్మించాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు. అధికారుల బృందాన్ని కలిసిన వారిలో వాసం వీరస్వామి, పూనెం లక్ష్మీనారాయణ, గుగ్గిళ్ల నరసింహ, ఈసం రమేష్, మహేష్ పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వేంకటేశ్వరస్వామి కళ్యాణం

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*

మండలంలోని మదనాపురం గ్రామంలోని శ్రీపద్మావతి గోదా సమేత ఆనంద వేంకటేశ్వరస్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు సోమవారం నాటితో మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈనెల 22న ఈ ఉత్సవాలను ప్రారంభించగా సోమవారం స్వామివారి కళ్యాణోత్సవ వేడుకను ఆలయ ప్రాంగణంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ అర్చకుల బృందం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణ వేడుకను కొనసాగించారు. ఆలయ వ్యవస్థాపకులు లింగాల సుధీర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కళ్యాణోత్సవ ప్రత్యేక పూజల్లో భాగస్వాములు కాగా ఈ వేడుకకు హాజరైన భక్తులు కళ్యాణాన్ని కనులారా తిలకించి పులకించిపోయారు.



కళ్యాణ వేడుక అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్యక్రమ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఇదిలా ఉండగా బ్రహ్మోత్సవాలు ఈనెల 25నాటికి ముగియనుండగా ఆరోజు హోమాలు, మహాపూర్ణాహుతి, చక్రవరి, శ్రీపుష్పయాగ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# మృతుడి కుటుంబానికి స్నేహితుల అండ

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*



వారంతా హైస్కూల్ విద్యాభ్యాసంలో మిత్రులు. ఇటీవల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వారి ఎస్ఎస్‌సి బ్యాచ్‌మెట్ మేర్గు రాజు హఠాన్మరణం చెందగా వారంతా వెళ్లి ఆతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమ మిత్రుడి మృతి కారణంగా పుట్టెడు దుఃఖంలో మునిగి ఉన్న అతని తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. మిత్రులుగా వారికి చేతనైనా సాయం చేసారు. గూడూరులోని అరవింద విద్యాలయంలో 2007-08 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన రాజు మృతి అతని బ్యాచ్‌మేట్స్‌ను ఆవేదనకు గురిచేసింది. తమ మిత్రుడి కుటుంబానికి ఏదో విధంగా తాము తోడ్పాటునందించాలనే ఆలోచనతో తలాకొంత మొత్తాన్ని షేర్ చేసుకున్నారు. ఈ విధంగా సేకరించిన రూ.62వేలను మిత్రుడి తల్లిదండ్రులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మేర్గు శరత్, సమ్మెట చాణక్య, బుర్రి గణేష్, వాంకుడోతు చప్నా, లావుడ్యా సురేష్ పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి

*రామన్నపేట, మార్చి 24 ప్రభాతవార్త*



ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల చొప్పున రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుమ్మాయిగూడెం గ్రామంలో సోమవారం ఎండిపోయిన పద్ద పొలాలు ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలని, అలాగే ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాలువలకు నిధులు కేటాయించి తక్షణమే మరమ్మతులు చేయి ంచి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. బిజెపి మండలాధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నకరికల్ ఇన్చార్జి నగరికంటే మొగులయ్య, కేక్ కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, కొరివి శంకర్ కూరెళ్ళ శీను బాట్టి రమేష్, మల్లికార్జున చారి, గోపగోని అశోక్, గంజి శ్రీనివాస్, రేపాకలింగస్వామి, చాలా చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరూ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎం.శ్రీనివాస్‌శర్మ అన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన ప్రజావాణిలో అయాశాఖలకు సంబంధించిన 6 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అనంతరం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అయాశాఖలకు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ తహశీల్దార్ హరిబాబు, డిఎల్పిఓ రాఘరావు, మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ, మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ అధికారి అర్.మమత, హార్టికల్చర్అధికారి నసీమమోహారిన్, వివిధశాఖల అధికారులు వెంకటేశ్వర్‌రావు, ఎంబిబేగ్, పాపారావు, ఎండి అహ్మదుల్లా, మోతీలాల్,మానస తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నాము

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 24*

మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని అన్నారు నార్కట్‌పల్లి మండల తహశిల్దార్ వెంకటేశ్వర్లు.సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బ్రాహ్మణ వెల్లంల పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి ,ఎస్ పి ఆర్ పాఠశాల సైదా నాయక్ ఎంఈఓ చిట్యాల ఫ్లయింగ్ స్కార్డ్ గా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.అంతా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించడం జరిగినది మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ తెలిపారు.మండలంలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలలో 607 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయవలసి యుండగా సోమవారం జరిగిన పరీక్షలో 605 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాధికారి తెలిపారు.




# వ్యవసాయ మార్కెట్‌ను రక్షించుకుందాం

*కేసముద్రం, మార్చి 24, ప్రభాతవార్త*

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌ను కాపాడుకుందామని తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం ముందు మార్కెట్ దడువాయి, హమాలీ, కూలీ, కార్మికులతో కలిసి సోమవారం నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈనాం మార్కెట్‌గా ఉన్న ఇక్కడి వ్యవసాయ మార్కెట్ గతంలో ప్రధానమంత్రి ఎక్సలెంట్ అవార్డును కూడా పొందిందని అలాంటి మార్కెట్‌లో నేడు కార్మికులకు రోజువారి పని కల్పించలేని స్థితికి చేరిందని అన్నారు. లైసెన్సు ఉన్న వ్యాపారులు మార్కెట్‌లో ఖరీదులు చేయకుండా నిలిపివేసినప్పటికీ పాలకవర్గం పట్టించుకోవడం లేదన్నారు. మార్కెట్‌ను నమ్ముకొని ఉన్న కార్మికుల కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా మార్కెట్‌లో ఖరీదులు జరిగే విధంగా పాలకమండలి చర్యలు తీసుకోవాలని కోరారు. వే బ్రిడ్జిల వద్ద తూకాల్లో మోసాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల వెంకన్న, మంగీలాల్, ఎస్ కృష్ణ, నాగేంద్రబాబు, రాజు, శ్రీను, రాజు, జిలాని, ప్రవీణ్, సంజీవ, సూరయ్య, యాకయ్య, ఐలయ్య, రాధక్క, తార, సాంబలక్ష్మి, నీల, మంజుల, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం

*కేసముద్రం, మార్చి 24, ప్రభాతవార్త*

విలేజి కేసముద్రం శివారులోని చైతన్యనగర్ కాలనీకి చెందిన పందుల యాకయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను సమ్మిగడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ సోమవారం పరామర్శించారు. ఆయన చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సుధాకర్, వెంకన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కొత్తూరు నరసమ్మ సోమవారం ఆనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరసమ్మ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల నిర్వహణకు తనవంతు సాయమందించారు. ఆయన వెంట పలువురు ఆయన అనుచర గణం పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

*గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 27న వాహనాల బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన ఒక ఆటోతో పాటు 15 ద్విచక్రవాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు. వాహనాల వేలంలో పాల్గొనదలచిన వారు ఒక్కో వాహనానికి రూ.20వేల చొప్పున విడివిడిగా ఆరోజు ఉదయం 10 గంటల లోపు డిపాజిట్ చేయాలని కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# వారి త్యాగం అజరామరం

*కేసముద్రం, మార్చి 24, ప్రభాతవార్త*



భగత్‌సింగ్, రాజగురు సుఖదేవ్‌ల త్యాగం అజరామరమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంన్న అన్నారు. కేసముద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో భగత్‌సింగ్, రాజగురు సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నునూగు మీసాల యవ్వనంలోనే దేశభక్తిని అణువణువున నింపుకొని దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వీరు మహోన్నత త్యాగమూర్తులన్నారు. నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చాగంటి కిషన్, జల్లే జయరాజ్, కావటి నర్సయ్య, వేల్పుగొండ సావిత్ర, యాకాంబర్, వెంకన్న పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

## -షీటీంలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## -జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్

*మహబూబాబాద్ టౌన్,మార్చి24,(ప్రభాతవార్త):*

మహిళల భద్రతకు ప్రతిష్టాత్మకంగా షీ టీం పనిచేస్తుందని, ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. సోమవారం షీటీం కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినిలు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నాయన్నారు. రద్దీ ప్రాంతాల్లో ఉంటూ షీ టీమ్‌లు ఆకతాయిలకు చెక్ పెడుతున్నారన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తూ ఆయా రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని అలాంటి వారికి షీ టీమ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. తమకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగడాలపై వీడియో రికార్డు చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు. ఆకతాయిలు వెంటపడి వేధిస్తుండడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే డయల్ 100, 112తో పాటు వాట్సప్ నెంబర్ 8712656935 నెంబర్‌లను సంప్రదించాలన్నారు. జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్‌లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ టీం ఫోన్ నెంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆకతాయిల వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలని ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.




# అవగాహనతోనే క్షయవ్యాధిని నిర్మూలించగలం

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిరక్ష్యం చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ



దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటువ్యాధి కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయకు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుంది కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయ పై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని, మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్లు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్సిలో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు.అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా కృషిచేయాలి

## - ప్రతీ నీటిబొట్టును ఒడిసిపట్టాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.సోమవారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని తాటికొండ గ్రామపంచాయతీ పరిధిలోగల రైతువేదికలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన 2.0 (డబ్ల్యూడీసీ-పీఎంకెఎస్‌వై2.0) పథకం అమల్లో భాగంగా వాటర్ షెడ్ యాత్ర (నీటి పరీవాహక ప్రాంతం/యాత్ర) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలోని 21జిల్లాల వారీగా 35ప్రాజెక్టుల ద్వారా మొత్తం (248) గ్రామాల్లో భాగంగా జనగామ జిల్లాలో మొదటిగా తాటికొండ గ్రామం ఎంపికైందన్నారు. నీటిని వృథా కానివ్వకుండా ప్రతి నీటి బొట్టును



ఒడిసిపట్టడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భూమిలోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేసేందుకు గాను చెక్ డ్యామ్స్, రాతి డ్యామ్స్, ఊట కుంటల ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచడంతో సాగుకు నీరు అందుతుందని పేర్కొన్నారు. వచ్చదనాన్ని, నీటిని రక్షించే సామర్థ్యాన్ని పెంచటం కోసం భూసార, నీటి సంరక్షణ పనులకు ఈపథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, అడవి మొక్కల పెంపకం వంటి వాటిని ఉపాధి హామీ పథకం కింద పనులను అదనంగా ఈ గ్రామానికి మంజూరు చేస్తామన్నారు. ఈకరువు పనికి రోజుకు రూ.300 ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే వాటర్ షెడ్ పథకంలో భాగంగా రూ.50వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తోందని, ఈ రుణ సౌకర్యాన్ని ఉపాధి కల్పన పనులకు చేపట్టాలని సూచించారు.వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎండ దెబ్బ తగలకుండా ప్రతీఒక్కరూ తగిన జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు.తదనంతరం పలువురు వాటర్ షెడ్ మార్గదర్శకులను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలతో పాటు మెమెంటోలను అందజేశారు. అంతకుముందు తాటికొండ పాత బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు వాటర్ షెడ్ ర్యాలీని పచ్చజెండా ఊపి కలెక్టర్ ప్రారంభించి, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, విద్యార్థులతో కలిసి యాత్ర చేపట్టారు. అనంతరం రైతు వేదిక వద్ద శ్రమదానంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, డీపీఓ రామారావు నాయక్, డీడబ్ల్యూఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*ఖానాపురం, మార్చి 24, ప్రభాతవార్త*



క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి సరైన సమయంలో సరైన చికిత్సనందించి వ్యాది నిర్మూలనకు కృషి చేయాలని ప్రాథమిక వైద్యాధికారి డా.అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా.జ్యోతి అధ్యక్షతన ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ క్షయవ్యాది దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటారని, ఈ దినోత్సవం ద్వారా టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి దానిని అంతరం చేయడానికి ప్రోత్సహిస్తారని తెలిపారు. ఊపిరితిత్తుల టీబీ ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాది నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి పోషకాహార లోపం ఉన్న వారికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టీబీ వ్యాధి కూడా ఇతర వ్యాదుల లాగా మందులతో నయం అవుతుందని భయపడాల్సిన, దాచుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా టీబీ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సూపర్వైజర్ దామోదర్‌రెడ్డి, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రాంప్రసాద్‌రెడ్డి, భద్రునాయక్, సునీత, అంగన్వాడీ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్స్ అన్ని సబ్ సెంటర్ల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు

*జనగామ కల్చరల్, మార్చి 24 ప్రభాతవార్త :*

జనగామ ఆర్టీసీ డిపో లాజిస్టిక్ (కార్గో) ద్వారా భక్తుల ఇంటికే శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలను రూ.151కే అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు . సోమవారం కలెక్టర్ వారి కార్యాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్‌ను ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు జనగామ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో లాజిస్టిక్ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి తెలియజేస్తూ మరిన్ని వివరాలకు 9154298762 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి**

**వరంగల్ డాక్టర్ సాంబశివరావు**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 24 ప్రభాతవార్త:*

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. హనుమాన్ జంక్షన్ నుండి డిఎంహెచ్ఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ ఆచార్య గారు, ప్రోగ్రామ్ ఆఫీసర్ లు అర్చన, విజయ్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్,ఆశా కార్యకర్తలు, ఏ ఎన్ ఎం మరియు క్షయ వ్యాధి నిర్మూలన ఉద్యోగులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివ రావుగారు మాట్లాడుతూ ఈ సంవత్సరం టిబి థీమ్ క్షయ వ్యాధి ఒక అంటూ వ్యాధి ప్రతి ఒక్కరూ చేయ



వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండి వారి నుండి రక్షణ పొందాలని కోరినారు చేయవ్యాధి తగిన సమయంలో గుర్తించినట్లయితే దానికి తగిన చికిత్సలు వైద్యాధికారుల ద్వారా తీసుకోవాలని ప్రజలను కోరినారు క్షయ వ్యాధిగ్రస్తులకు చికిత్స సమయంలో ప్రతినెల 1000 రూపాయలు పోషణ అభయాని కింద అందించడము జరుగుతుందని తెలిపినారు.క్షయ వ్యాధి నిర్మూలించాలని ఇందుకోసం ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు. డాక్టర్ ఆచార్య గారు మాట్లాడుతూ గత సంవత్సరం 1430 టీబీ కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుత సంవత్సరం ఇప్పటి వరకు 276 కేసులు నమోదు అయ్యాయి. ప్రజలలో అవగాహన పెరగటం వలన క్షయవ్యాధి తగ్గుముఖము పడుతున్నది ఈ విధంగానే అందరము ప్రయత్నం చేస్తే జిల్లాను క్షయ వ్యాధి లేని జిల్లాగా మార్చవచ్చునని కోరినారు. వీరికి సరైన సమయంలో మెడిసిన్స్ మరియు ఇతర ప్రయోజనాలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు , డిప్యూటీ డిఎండిహెచ్వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన డాక్టర్ విజయకుమార్ ఫిజియో తెరపిస్ట్ డాక్టర్ నరసింహారెడ్డి డిపిఓ అర్చన క్షయ నియంత్రణ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు టవల్స్ పంపిణీ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో 24 మార్చి సోమవారం రోజున ఒకటవ డివిజన్ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి పారిశుద్ధ్య నిర్వహణలో వారి సేవలను గుర్తిస్తూ విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టవల్స్ పంపిణీ చేసి వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి జవాను సందీప్ మరియు మహిళలు, పురుషులు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యా వికాస ప్రేరణ ఫౌండేషన్ అధ్యక్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారి సేవలను ఒకటో డివిజన్లోని పెగడపల్లి గ్రామంలో అన్ని వీధులలో పరిశుద్ధ కార్యక్రమాలు నాణ్యమైన పరిస్థితి కార్యక్రమాలు సేవలు అందిస్తూ అట్లాగే వాళ్ళకి మహిళలకి ప్రాథమిక అక్షర అభ్యాసం సంబంధించిన పుస్తకాలు కూడా ఇచ్చి వాళ్ళ చేత అక్షర కార్యక్రమాలు అందరికీ చదువు అందరిదీ బాధ్యత లాగా వాళ్ళు ఆరోగ్యం గురించి ఆహారం గురించి పర్యావరణం గురించి అనేక విషయాలతో సరళమైన పద్ధతిలో పుస్తకాలను వారు అభ్యసన చేసుకొనేటట్టుగా తయారుచేసి ఇస్తున్నామని అందరికీ విద్య అందరికీ ఆరోగ్యం నినాదం అనేది అట్టడుగు వర్గాల్లో కూడా ప్రచారం చేయడానికి ఫౌండేషన్ ఒక వినూత్నమైన పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# రైతు ఉత్పత్తిదారుల రాష్ట్రస్థాయి మేళాను విజయవంతం చేయాలి

**ప్రజావాణి ఫిర్యాదులను**

**వెంటనే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 24 ప్రభాతవార్త:*

ఈనెల 25 నుండి 27 వరకు మూడు రోజులపాటు జిల్లాలో జరిగే రైతు ఉత్పత్తిదారుల రాష్ట్రస్థాయి మేళాలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆధనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి త్రి, ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి, నర్సంపేట ఉమరాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై





మొత్తం 85 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని!! సంబంధి!! తఅధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అధిక మొత్తంలో రెవెన్యూ శాఖ ,కలెక్టరేట్ కి సంబందించిన దరఖాస్తులు వచ్చాయి అవి రెవెన్యూ శాఖకు 20 కలెక్టరేట్ పరిపాలన విభాగంకి 14 రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించడమైనది. సీఎం ప్రజావాణిలో స్వీకరించి సంబంధిత శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా కులంకషంగా సమీక్షి ంచి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. మార్చి 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వివిధ శాఖల వారీగా 974 రాగా వాటిలో 65 మాత్రమే పరిష్కరించడం జరిగిందని మిగతా దరఖాస్తులను పరిష్కరించే విలున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి, పరిష్కరించుటకూ వీలు లేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ బడదో దరఖాస్తు దారుడికి వివరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యదేవి, ఆర్డీఓలు జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు!! పాల్గొన్నారు.!!!!!!

# ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

*భీమదేవరపల్లి మార్చి 23 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని పివి స్వగ్రామంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించారు. సోమవారం రోజున పీవీ స్వగ్రామం వంగరలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పీవీ రంగారావు గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్షయ వ్యాధి సంక్రమించే విధానం, క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన పోషకాలు, జాగ్రత్తలు,వ్యాధి వ్యాపించకుండా నియంత్రించే మార్గాలు డాక్టర్ రెహమాన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్డాక్టర్ రుబీనా డాక్టర్ రాజశేఖర్ సూపర్వైజర్ వాణి మోహన్ స్వరూప హారిక గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు



# అక్రమార్కులకు అవినీతిపరులకు కుమ్మక్కాస్తున్న ఆర్ జె డి కార్యాలయం

**తెలంగాణ టీచర్స్ యూనియన్**

**ఆధ్వర్యంలో మహాధర్నా**

**ప్రధానోపాధ్యాయుడు మీస**

**రాజమల్లయ్యను సస్పెండ్ చేయాలి**

**టి టి యు రాష్ట్ర అధ్యక్షులు మునగాల**

**మణిపాల్ రెడ్డి**

**పనిచేసిన ప్రతి చోట రికార్డులు**

**మాయం చేయడం, ట్యాంపర్ చేయడం**

**ఆయనకు వెన్నతో పెట్టిన వి**

**ఆర్.జె.డికి భూపాలపల్లి డి.ఇ.ఓ రిపోర్టు**

**ఇచ్చిన సస్పెండ్ చేయడం లేదు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

తెలంగాణ టీచర్స్ యూనియన్ (టి.టి.యు) నకలీ సర్టిఫికెట్ల దందా సూత్రదారి మీస రాజమల్లయ్యను సస్పెండ్ చేయాలని వరంగల్ ఆర్.జె.డి కార్యాలయం అక్రమార్కులకు అవినీతిపరులకు కొమ్ముకాస్తుందని సోమవారం వరంగల్ ఆర్జేడి కార్యాలయం ముందు తెలంగాణ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునగాల మణిపాల్ రెడ్డి హాజరై ధర్నా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కమలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీసా రాజ మల్లయ్య ప్రస్తుత పాఠశాలలోనూ గతంలో భూపాలపల్లి జిల్లాలోని కాటారం మహా ముత్తారం పాఠశాలల్లో పనిచేసిన కాలంలోనూ మహిళా ఉపాధ్యాయులపై వేధింపులకు పాల్పడ్డారని అవినీతి అక్రమాలకు నిధుల దుర్వినియోగానికి ఆదివాసి మహిళ ఉద్యోగులపై వేధింపులకు పాల్పడ్డాడని ఆదివాసి మహిళ





ఉపాధ్యాయురాలిని ఎస్సీ ఎస్టీ టీచర్లను విద్యార్థులను రకరకాలుగా వేధించిన అవమానపరిచిన మానసికంగా హింసించిన ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ల న్యాయం చేయడమే కాగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లో ట్యాంపరింగ్లకు పాల్పడి మరియు పదవ తరగతి పాస్ కాని వ్యక్తికి మేమో ఇప్పించిన ఆరోపణలు వాస్తవాలని జయశంకర్ భూపాలపల్లి డి ఈ ఓ నివేదిక రూపంలో చెప్పినప్పటికీ వరంగల్ ఆర్ జె డి కార్యాలయం రాజ మల్లయ్య ను సస్పెండ్ చేయకుండా మీనా మేషాలు లెక్కిస్తూ కాలం వెల్లతీస్తుందని ఆరోపించారు. ఈ ధర్నాతోనైనా ఆర్జెడి కార్యాలయం తన పద్ధతి మార్చుకొని రాజమల్లయ్యను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆర్జెడి పై ప్రభుత్వానికి పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని సస్పెండ్ చేసే వరకు దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.టి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలంపల్లి అదర్శన్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు తమ సంఘం అండగా ఉంటుందని బాధితుల సమస్యల పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని ఇప్పటికైనా ఆర్జెడి కార్యాలయం రాజమల్లయ్యను కాపాడే కార్యక్రమాన్ని విడనాడి సస్పెండ్ చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు సంబంధించి రాజమల్లయ్య చేసిన అరాచకాలను ఆర్జెడి కార్యాలయం జయశంకర్ భూపాలపల్లి డిఇఓ కార్యాలయం అనుసరించిన నిరక్ష య విధానాలను టి టి యు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకొండ నరసింహస్వామి ధర్నా శిబిరానికి వివరించారు. బాధితులు రమేష్ మహిపాల్ రెడ్డి సుధాకర్ రమేష్ విజేందర్రెడ్డి తో పాటు టిపిటిఎఫ్ నాయకులు బిల్లా సుబ్బారావు సత్యనారాయణ ప్రసంగించారు. ధర్నాలో వరంగల్ మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూల కృష్ణమూర్తి రవి నరేందర్ శ్రీనివాస్ జనగామ భూపాలపల్లి ములుగు కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.